జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 05 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 210 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

**ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు**

న్యూఢిల్లీ,అక్టోబర్4(ప్రజాజ్యోతి): జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు.తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు

మిగతా1 2లో..

## స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

**జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీసభ్య కమిటీ**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి.

మిగతా 2లో..



# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

**శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం**

**కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ**

**బీహార్‌లో ప్రారంభించిన సీఎం నితీశ్ కుమార్**

న్యూఢిల్లీ,అక్టోబర్4(ప్రజాజ్యోతి): ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ

## గాజాలో శాంతి ప్రక్రియకు ముందడుగు

**యుద్ధం విరమణకు హమాస్ అంగీకారం**

**శాంతి చర్చలను స్వాగతించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,అక్టోబర్4(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెల కొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను

మిగతా 12లో..

## అమెరికాలో దుండగుడి కాల్పులు

**హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి**

**సిఎం రేవంత్ దిగ్భ్రాంతి.. హరీష్‌రావు పరామర్శ**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.

మిగతా 12లో..

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తిచేయాలి



**ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరిక**

**పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే

మిగతా 2లో..

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తేలేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



రాయ్‌పూర్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో

మిగతా 12లో..

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

**స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు**

**సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి**



న్యూఢిల్లీ,అక్టోబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

మిగతా 2లో..



## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

**నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు

మిగతా 12లో..

# మరోమారు హైడ్రా దూకుడు

**కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత**

**హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా**

**దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్ లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం



మిగతా 12లో..

మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఏ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.




మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.

క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

## మరిన్ని ప్లాట్లను విక్రయించనున్న హౌజింగ్ బోర్డు

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణ హౌసింగ్ బోర్డు మరిన్ని ప్లాట్ల విక్రయానికి సిద్ధం అయ్యింది. ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 100 ప్లాట్ల వేలాన్ని నిర్వహించనుంది. గత నెలలో ఈ వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వేలం మేడ్చల్, ఖమ్మం, నాంపల్లి, నిజామాబాద్, గద్వాల, సదాశివపేట, రావిర్యాల వంటి ప్రాంతాల్లో జరుగనుంది. వేలంలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్రతి ప్లాట్‌కు ప్రత్యేకంగా రిజర్వ్ ప్రైస్ నిర్ణయించబడింది. తగిన రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఓ-ఆక్షన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా వేలం జరగనుంది. హౌసింగ్ బోర్డు అంచనా ప్రకారం, ఈ భూముల వేలం ద్వారా సుమారు 200 నుండి 300 కోట్ల రూపాయల వరకు ఆదాయం రావొచ్చు. ఈ విధంగా రాష్ట్రానికి అదనపు రాబడి వచ్చినట్లే, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ప్లాట్ల వేలం ద్వారా జనరేటెడ్ రెవెన్యూని వివిధ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త హౌసింగ్, రోడ్డులు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ

**రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు**
**భూసేకరణలో నాటి బిఆర్‌ఎస్ నిర్లక్ష్యంతో ఆలస్యం**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**

నల్లగొండ,అక్టోబర్4(ప్రజాజ్యోతి): రెండు నెలల్లో రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి నిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించామని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదని,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్లకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా.. ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ రైతులతో ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్వీన్ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,రత్రిలో రోడ్డును అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్డు అమ్ముకున్న వాళ్ళే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని, వాళ్ళ ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలేదని,రేషన్ కార్డు ఇయ్యలేదని,సన్న బియ్యం ఇయ్యలేదని,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి భద్రాచలం హైవే,ఎల్బీనగర్, మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్-విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.



# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లో ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. అనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసేమ.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ-లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ది కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్లి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచామని అంటారు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం



మొదటిపేజీ తరువాయి..

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్లు పొందారు. గత రెండేళ్లలో బీహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు



రూ. 1,000 నెలవారీ స్టైఫండ్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బీహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్లు యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బీహార్ విద్యా బ్రడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బీహార్ అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉ కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్య, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

మొదటిపేజీ తరువాయి..

ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమొక్రటిక్





పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరిగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జర్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమె ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 8లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జెడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

మొదటిపేజీ తరువాయి..

తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదని ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ అధ్యక్షతలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తుందో అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



## ఈ నెల 6న ఉచిత కంటి పరీక్ష శిబిరం

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో ఈ నెల 6వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ శరత్ మాక్సవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన సౌజన్యం తో జన్నారం మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడునని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆరోగ్య భీమా పాలసీదారులు, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారు సింగరేణి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ పెన్షనర్స్( ఈ హెచ్ ఎస్), ఆరోగ్య భద్రత(పోలీస్ శాఖ) నగదు రహిత కాంటాక్ట్ ఆపరేషన్స్ చేసుకోవడానికి అరులని కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గం రాజలింగం, ఉపాధ్యక్షులు వి.రామకృష్ణ, పిట్ట రాజారావు, సహాయ కార్యదర్శి గాబ్రియల్, కోశాధికారియాద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్సులో కవలలు జననం...



**జన్నారం, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన లలిత కవలలకు జన్మనిచ్చింది. శనివారం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లారు. మార్గమధ్యంలోనే ఆమె ప్రసవించింది. ఈఎంటి రమేష్, పైలట్ మహేందర్ ఆమెకు ప్రసవం చేశారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది రమేష్ ,మహేందర్ లను బాలింత లలిత భర్త మల్లేష్, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## బుద్ధ విహార్‌లో మాజీ స్పీకర్ బాల యోగి వర్ధంతి



**వాంకిడి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం భారత లోక్ సభ స్పీకర్ బాల యోగి 23వ వర్ధంతిని శనివారం మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు 1998 నుండి 2002 వరకు లోక్ సభ స్పీకర్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన మొదటి దళిత నాయకుడని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే లు ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వినేశ్ ఉప్రే,ఆర్పిఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం దీపక్,కొయ్యల మహేష్, నాయకులు దుర్గం దిలాజీ,దుర్గం మనోజ్, దుర్గం స్వాగత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శ్రామిక మహిళ 5వ రాష్ట్ర కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

**– డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి ఎఫ్ ఐపురుషోత్తం**



**కుంరంభీమ్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లాలోని ఈనెల 5,6 తేదీలలో కాగజ్ నగర్‌లోనీ వినయ్ గార్డెన్ నందు జరుగుతున్నాయి. తెలంగాణ శ్రామిక మహిళ 5 వ రాష్ట్ర కన్వెన్షన్ను శ్రామిక మహిళలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కన్వెన్షన్ కు రాష్ట్రం 33 జిల్లాల నుండి శ్రామిక మహిళ ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరు కానున్నరని మహిళలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల ఆర్థిక రాజకీయ సామాజిక ఉద్యోగ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించనునట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 5వ తేదీన ఉదయం 11 గంటలకు ఎస్పిఎం క్రికెట్ గ్రౌండ్ నుండి ఎస్బిఐ బ్యాంక్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన 11:30 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపిడి శివ, గ్రామ కార్యదర్శి డోంగ్రే గజానంద్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలి

**– జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాం,సుధాకర్ నాయక్**



**దండేపల్లి, అక్టోబర్ 4(ప్రజాజ్యోతి) :** క్షయహ్యధిగ్రస్తులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని క్షయ జిల్లా పోగ్రాం ఆఫీసర్ డా? సుధాకర్ నాయక్ అన్నారు. (బ్రోస్) ఎన్జీవో 'స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను ఆయన పంపిని చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యులు సూచించిన విధంగా మందులు వాడుతూ, పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్దానిక వైద్యులు డా? క్రాంతికుమార్, రాధిక, సర్వైజర్ సురేష్, వైద్యరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలకు అప్రమత్తత అవగాహన ఉండాలి



- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించండి
- సైబర్ మోసాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది
- గతవారం 15 ఫిర్యాదుల స్వీక రణ
- ప్రస్తుతం సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజాజ్యోతి) :** సైబర్ మోసాల పట్ల జిల్లా ప్ర జలు అవగాహనతో అప్రమత్త తలతో వ్యవహరించాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ తెలియజేశారు. శనివా రం స్థానిక పోలీసు ముఖ్య కా ర్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ గతవారం జి ల్లా పోలీసు సైబర్ కార్యాల యానికి 15 ఫిర్యాదులు అం దాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా లో ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తు లు అందజేస్తామని మోసం జ రుగుతుందని వాటిపట్ల అప్ర మత్తలతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించా రు. సైబర్ నేరాలు జరిగిన ఎ డల వెంటనే 1930 కి లేదా సై బర్ క్రైమ్ వెబ్సైట్ ద్వారా ఫి ర్యాదులను నమోదు చేయాల ని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహిం చి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్ర దించిన వారి అకౌంట్లో డబ్బు లను ఆపి ఉంచడం జరుగు తుందని తెలిపారు.

ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం చే గ్రామాలలో అవగాహన కార్య క్రమాలు నిర్వహించి ప్రస్తుత స మాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగు తుందని తెలిపారు. ప్రతి పోలీ స్ స్టేషన్ పరిధిలో సైబర్ వారి యర్ ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజల కు అవగాహన కల్పించడం జ రుగుతుందని తెలిపారు. ము ఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రై మ్ బాధితులు తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులు సం పాదించాలనే ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చే యడం జరుగుతుందని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు :** తల మడుగు మండలంలోని ఒక వ్యక్తి కి పాత రూ 5 నోటు కు, ఐదు పైసల నాణానికి, 99 లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి, నిందితుడు ఏయి ర్ పోర్ట్ లో డబ్బుతో ఇరుక్కు న్నానని వారికి ఫైన్ డబ్బులు కడితే నీకు డబ్బులు వస్తాయ ని చెప్పి బాధ్యతని వద్దనుండి దాదాపు 8 వేల రూపాయలను మోసం చేసి దోచుకోవడం జరిగింది. సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్‌లో దసరా పండుగ ఆఫర్ అంటూ తక్కువ రేటు కే ఎక్కువ దుస్తులు వచ్చేలా ఎక్కువ రేటు గల దుస్తులను చూపించి, మావల మండలాని కి చెందిన బాధితురాలి వద్ద నుండి 6200 రూపాయలను తిరస్కరించడం జరిగింది.

ఆది లాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేష న్ పరిధిలో తక్కువ వడ్డీ రేటుకి లోన్ ఇస్తామంటూ బాధితుని మోసం చేయగా బాధితుడు విడుదల వారీగా సైబర్ నేరగా ళ్లకు దాదాపు 14,000 రూపా యలను చెల్లించడం జరిగింది. మోసపోవడం జరిగిందని ఫి ర్యాదు.ఇచ్చోడ మండల కేం ద్రం నుండి ట్రాన్స్పోర్ట్ కావాలని ఆన్లైన్ నందు వెతకగా నకిలీ క స్టమర్ కేర్ వ్యక్తులు బాధితు న్ని సంప్రదించి బాధితున్ని వద్ద నుండి 26వేల రూపాయలను తస్కరించడం జరిగింది.

అది లాబాద్ రూరల్ మండలానికి చెందిన ఒక వ్యక్తికి కేరళ లాట రీ 5 లక్షల రూపాయలు వచ్చిం దంటూ లాటరీకి డబ్బులు ఇవ్వాలంటే ప్రాసెసింగ్ ఫీస్ చె ల్లించాలి అంటూ బాధితుని వద్ద నుండి దాదాపు 23,500 రూపాయలను తస్కరించడం జరిగింది.ప్రస్తుత సమాజంలో చాలా రకాలైనటువంటి నేరా లు, సైబర్ క్రైమ్ ద్వారా జరు గుతున్నాయి వాటి వల్ల ప్రజ లు మోసం పోతున్నారనే విష యాన్ని గ్రహించాలని, ప్రభు త్వం ద్వారా గుర్తించబడిన వా టిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిష్ప క్షపాతంగా వ్యవహరించాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో లైన్స్ కార్డులు నిష్పక్షపాతంగా వ్యవ హరించాలని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సం ఘం (టి ఎస్ ఈ సీ) ఎన్నికలు పంచాయతీ రాజ్ సంస్థలకు సాధారణ ఎన్నికలు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు (ఎఫ్ఎస్) స్టాటిక్ సర్వైలెన్స్ టీం (ఎస్ ఎస్ టి ) లకు శనివారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పా ల్గొన్నారు. గ్రామ పంచాయతీ లు, ఎంపీటీసీ/జడ్ పి టి సి ఎ న్నికలపై శిక్షణా కార్యక్రమం ఎ ఫ్ ఎస్, ఎస్ ఎస్ టి, బృందా లకు శిక్షణా నిర్వాహకులు అ వగాహన కల్పించారు. తెలం గాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టిఎస్ ఈసీ) ఆధ్వర్యంలో పం చాయతీ రాజ్ సంస్థల సాధార ణ ఎన్నికల నిర్వహణలో భా గంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు (ఎఫ్ ఎస్), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్ టిలు) కోసం ప్రత్యేకంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ పాల్గొని బృంద సభ్యు లకు కీలక మార్గదర్శకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పం చాయతీలు, ఎంపిటిసి, జెడ్పీ టిసి స్థాయిలో ఎన్నికల సమ యంలో నిష్పక్షపాతంగా , పార దర్శకంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎఫ్ ఎస్, ఎస్ ఎస్ టి బృందాలు కీలకంగా వ్యవహరి స్తాయని తెలిపారు. ఈ బృందా లు నియమావళి ఉల్లంఘన లు, అవాంఛనీయ కార్య కలా పాలు, నగదు, మద్యం, బహు మతుల పంపిణీ వంటి అక్రమ చర్యలపై పర్యవేక్షణ చేయాల ని ఆదేశించారు. ఎన్నికల ని బంధనలను తూచా తప్పకుం డా పాటించాలని, ప్రజాస్వా మ్య విలువలను రక్షించేలా ఈ బృందాలు చురుకుగా పని చే యాలన్నారు. అంతేకాక, ప్రతి బృందం తక్షణ స్పందనతో, ని ర్దిష్ట సమాచారంపై చొరవగా స్పందించి, ఎన్నికల ప్రామాణిక తను కాపాడాల్సిన బాధ్యత ఉందని అధికారులు తెలిపా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామలాదేవి, రాజే శ్వర్, ఆర్ డి ఓ స్రవంతి, తది తరులు,ఎన్నికల శాఖ అధికా రులు, పోలీస్ విభాగ సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.

## కొమరంభీం 85వ వర్ధంతి గిరిజన ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు క్యాంపు కార్యాలయంలో అమరజీవి ఆది వాసీ ముద్దు బిడ్డ కొమరంభీం మనవడు కొమురం సోనే రావు తో కాలిసి కొమరంభీం 85వ వర్ధంతి గిరిజన ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 7వ తేదీన ఆసిఫాబాద్ కొమరంభీం జిల్లా కెరమెరి మండ లంలోని జోడేఘాట్‌లో భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కా ర్యక్రమానికి ప్రతి ఒక్క ఆదివా సీ బిడ్డ హాజరై విజయవంతం చేయాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో కొమరంభీం మనవ డు కొమురం సోనే రావు, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర ఉపా ధ్యక్షులు సెద్మకి ఆనంద్ రావు, తదితరులు ఉన్నారు.

## కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 ప్రజాజ్యోతి :** కొమురం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్‌లో 7వ తేదీన నిర్వహించనున్న కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కొమరంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమరం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలలో త్రాగునీరు, రవాణా, భోజన వసతి, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఆర్.టి.సి. అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కొరకు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రవాణాలు ఇబ్బందులు కలపకుండా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "వేస్ట్ టు వండర్" ప్రదర్శన ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**– వ్యర్థాలను అద్భుతాలు గామా రుస్తూ ట్రైనీ కలెక్టర్ సలోని పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బం ది ప్రదర్శించిన సృజనాత్మకత**





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4,( ప్రజాజ్యోతి) :** గాంధీ జయంతి సందర్భంగా గాంధీపార్క్‌లో ఏర్పాటు చేసిన "వేస్ట్ టు వండర్" ప్రదర్శనలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చూపిన సృజనాత్మకత అం దరినీ ఆకట్టుకుంది. వాడి పోయిన నీటి బాటిళ్లు, కూల్‌డ్రింక్ బాటిళ్లు, పాడైపోయిన వాహన చక్రాలు తదితర వ్యర్థ వస్తు వులను వినూత్న శిల్పాలుగా, ఆకర్షణీయ నమూనాలుగా మార్చి వినూత్నంగా తయారు చేశారు. మున్సిపల్ సిబ్బంది చూపిన అభిరుచి తీరును ప్రశంసించారు. పర్యావరణ పరి రక్షణకు దోహదపడే ఇలాంటి ప్రదర్శనలు ప్రతి పట్టణంలో ఏ ర్పాటు కావాలని ఆ కాంక్షించా రు. ఈ కార్యక్రమం ద్వారా "వృ థా అనే మాటకు అర్థమే మారి పోతుంది" అనే సందేశం వినూ త్నంగా ప్రజల్లోకి వెళ్ళిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ సీవియన్ రాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఘనంగా గ్యార్మీ జెండా పండుగ

**– గౌసేపాక్ దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం**








**తాండూర్, అక్టోబర్ 04. (ప్రజాజ్యోతి) :** తాండూర్ గ్రామంలో ముస్లిం సోదరులు ఘనంగా కార్మి జెండా పండుగ నిర్వహించారు, మండలం లోని తంగళ్ళపల్లి, మరియు ఐబి లలో గౌసేపాక్ నందల్ ఊరేగింపు నిర్వహించి గార్వి పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది, శుక్రవారం రాత్రి జండా కార్యక్రమం నిర్వహించి ఉదయం గౌసేపాక్ చిల్ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మరం జనాబ్ బషీర్ అలీ ఇంటి వద్ద నుండి గౌసేపాక్ సందళ్ ఊరేగింపుతో గౌసేపాక్ చిల్ల వద్దకు చేరుకొని సందల్ తో జండాలు పెట్టి గ్యార్మీ పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో %లి%హిందువులు ముస్లింలు మమేకంగా కలిసికట్టుగా గ్రామంలో ప్రతి ఇంటికి ఒక జెండా తీసుకొని వచ్చి గౌసేపాక్ వద్ద ఎక్కించడం జరుగుతుంది అనంతరం జామా మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్ గౌసేపాక్ చిల్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇందులో ఊరు బాగు మరియు ప్రజల సుఖసంతోషాలకై ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుంది అలాగే ఈ మధ్యకాలంలో ఎందరో యువకులు అనేక కారణాలవల్ల మృతి చెందడంతో వారి యొక్క కుటుంబాలకు దేవుడు ఎల్లప్పుడు తోడుంటారని మరియు వారి యొక్క ఆత్మకు శాంతి కలిగించాలని గౌసేపాక్ ప్రార్థిస్తారు, ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. అనంతరం ఉదయం తాండూర్ గ్రామంలోని గౌసేపాక్ సందల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వేతనాలు లేక దసరా పండుగ జరుపుకోలేకపోయం

**– వేతనాలు విడుదల చేయకుంటే చాక్ డౌన్**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలురలో విధులు నిర్వహిస్తున్న తాత్కాలికి ఉపాధ్యాయులు శనివారం ప్రిన్సిపల్ యాదగిరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రెగ్యులర్ ఉపాధ్యాయులకు సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం కనీస అరతకు తగ్గట్టుగా లేవని, ఈ తక్కువ వేతనాలు కూడా మూడు నెలలుగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక వనరు కేవలం ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని ఈ వచ్చే అరకొర వేతనాలతోటే కుటుంబ వ్యవస్థ మొత్తం కొనసాగుతుందని అలాంటిది మూడు నెలల నుండి వేతనాలు లేకపోవడంతో దసరా పండుగ కూడా జరుపుకో లేకపోయామని తెలిపారు. గురుకుల పాఠశాల సంస్థల అంతిమ లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడం మాత్రమే నని, కానీ వేతనాలలో, మైనారిటీ గురుకులం వేతనాలు ఒకలాగా, బీసీ సంక్షేమ వేతనాలు ఒకలాగా, ఎస్సీ ఎస్టీ సంక్షేమ గురుకులాల వేతనాలు మరీ అట్టడుగున ఉన్నందున తాత్కాలిక ఉపాధ్యాయు లందరికీ ఒకేలాంటి వేతనాలు అందించాలని, తమను తాత్కాలిక ఉపాధ్యాయులుగా కాకుండా ఒప్పంద ఉపాధ్యాయులు గా గుర్తించి 12 నెలల వేతనాలు అందించాలని కోరారు. వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే చాక్ డౌన్ నిర్వహిస్తామని హెచ్చరించారు.

### మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్

## కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 04:** ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు ప్రజలోకి తీసుకెళ్లాలి ప్రభుత్వం చేసిన ప్రతి పని ప్రజలకు వివరించాలి. అలంపూర్ నియోజకవర్గంలోని శనివారం రోజున అలంపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలుతో ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమావేశం అయ్యారు అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ..స్థానిక ఎన్నికలు వస్తున్న తరుణములో ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా అందరూ కృషిచేయాలి ని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షుడు రాము,తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దొడ్డప్ప,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,అలంపూర్ మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మీ









**మల్దకల్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలో అన్ని తరగతి గదులను,సైన్స్ ప్రయోగ శాల,కంప్యూటర్ గది,వంట గదులను తనిఖీ చేయడము జరిగింది. మధ్యాహ్న భోజనమును పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించి, ఈ విద్య సంవత్సరము పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యా యులు,విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా సూచించడమైనది. మండల కేంద్రంలోని స్వాయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి,పట్వారీ అరవిందరావు శాలువాతో సన్మానించి, తీర్థప్రసాదములు అందజేశారు. తరువాత కే జి బి వి మల్దకల్ సందర్శించి ఉపాధ్యా యుల,హాజరును పరిశీలించడం జరిగింది. కస్తూర్బా పాఠశాల స్టోర్ రూమ్ లోని అన్ని వస్తువుల నాణ్యతను,స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది. వీరి వెంట జిల్లా సెక్టోరల్ అధికారి అంపయ్య, మండల విద్యాధికారి సురేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాత్రి వేళలో రోడ్ల పైన మొసల్లు సంచారం

– భయపడుతున్న వాహనదారులు, గొర్రెల కాపర్లు, రైతులు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని కల్వరాల వీపనగండ్ల గోవర్ధనగిరి గ్రామాలలో చెరువులు వాగుల రోడ్లకు దగ్గరగా ఉండడంతో రాత్రి సమయంలో రోడ్ల పైన మొసళ్లు సంసరించడంతో వివిధ గ్రామాల వాహనదారులు గొర్రెల కాపరులు రైతులు పశువుల కాపరులు భయాందోళన చెందుతున్నారు. అదేవిధంగా వీపనగండ్ల ఊర చెరువులో గత కొన్ని నెలల నుంచి గోవర్ధనగిరి పల్లె చెరువులో గత కొన్ని సంవత్సరాల నుండి మొసల్లు కనిపించడంతో గ్రామాల్లో పశువుల కాపరులు గొర్రెల కాపరులు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అయితే కల్వరాల–వీపనగండ్ల మధ్యలో వెంకటేశ్వర రైస్ మిల్ దగ్గర వాగు ఉండడంతో రోడ్లపైనే మొసలి కనిపించడంతో వాహనదారులు భయపడ్డారు. అనుకోకుండా ముసళ్ళ బారిన పడితే ప్రాణాలు పోవాల్సిందని ప్రజలు భయపడుతున్నారు.

## జిల్లాలో వివిధ విపత్తు పరిస్థితులపై మాక్ వ్యాయామాలు నిర్వహించాలి

– అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మీనారాయణ





**మల్దకల్ అక్టోబర్ 04:(ప్రజా జ్యోతి డివిజన్):** జిల్లాలో వివిధ విపత్తు పరిస్థితులపై మాక్ వ్యాయామాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)లక్ష్మి నారాయణ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్ డి ఆర్ ఎఫ్)ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం మరియు టేబుల్ టాప్ వ్యాయామం నిర్వహించబడినది. ఈ మాక్ వ్యాయామాలు జిల్లా అధికారులు,సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక శాఖ,సివిల్ పోలీస్,హెూం గార్డ్స్ మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో నిర్వహించబడతాయి. ఈ నెల 9వ, తేదీన అలంపూర్ నది దగ్గర ఉదయం10:00 నుండి 01:00ప్రధాన మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వానికి నివేదిక పంపుటకు ఆదేశాలు అందాయనీ అన్నారు. సంబంధిత శాఖలు అధికారులు ఈ కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ దామోదర్ సింగ్, ఎస్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ పాణి, అసిస్టెంట్ కమాండెంట్, 10వ, బెటాలియన్, అగ్నిమాపక సిబ్బంది,ట్రాఫిక్ ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## కందూరు ఆలయంలో కులాంతర వివాహము



**అడ్డాకుల. అక్టోబర్ 04 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం కులాంతర వివాహం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కందూరు గ్రామానికి చెందినహొ ముష్టి శివ,(ముదిరాజ్) అదే గ్రామం ఎస్సి కులానికి చెందిన రాధను ప్రేమ పేరుతో ఏడు నెలల గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించడంతోహొమహబూబ్నగర్ జిల్లా ఎస్పీకి ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు. హొ ఏ.ఎస్పీ రత్నం ఆదేశానుసారంతో అడ్డాకులహొ ఎస్సై శ్రీనివాస్ చౌరవతో శనివారం కందూరు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఇద్దరికీ పెళ్లి జరిపించారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీను, దయాకర్, మంగరాయ్ వెంకటేష్, యాదయ్య, బోయ రమేష్, గట్టు నరేందర్, దోమ కరెన్న, వెంకటయ్య,రాంచందర్, ఓపాలా కృష్ణయ్య, రాములు, నరేందర్ గౌడ్, అంజి, బంధువులు పాల్గొన్నారు.

### ప్రియాంక మృతికి కారకులైన వారిపై

## కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





**గద్వాల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దళిత మహిళ ప్రియాంక మృతికి కారకులైన వారి పై కఠిన చర్యలు తప్పవని,అందుకు బాద్యులైన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ గౌడ్(పీసి–2620)తాను చదువుకునే దగ్గర ప్రేమించిన దళిత అమ్మాయి ప్రియాంక ను,ప్రేమ పేరుతో,శారీరకంగా వాడుకొని,పెళ్లి చేసుకోవడం లేదని చిన్నోని పల్లి గ్రామానికి వచ్చి గట్టు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగ గట్టు పోలీస్ స్టేషన్ లో 17.07.2025 నాడు క్రైమ్ నెంబర్ 104/2025యు/ఎస్ 493ఐ పీ సి,318(2),318(4),115(2) ఆర్/డబ్లు 3(5)బి ఎన్ ఎస్ గా కేసు నమోదు చేసి విచారణ అనంతరం 69బి ఎన్ ఎస్,3(2)(%జ%) అఫ్ ఎస్సీ /ఎస్టీ (పీ ఓ ఏ)ఆమెండెంట్ యాక్ట్ –2015 గా సెక్షన్ ఆల్ట్రేషన్ చేసి,31.07.2025 నాడు నిందితుడు రఘునాథ్ గౌడ్ ను రిమాండ్ చేస్తూ,విధుల నుండి సస్పెండ్ చెయ్యడం జరిగింది. ప్రస్తుతం ప్రియాంక మృతికి కారకులైన వారి పై కూడ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని మరియు సస్పెండ్ అయినా కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్ ను పర్మినెంట్ గా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు (డిస్మిస్ చేస్తున్నట్లు) జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అలంపూర్ సురేందర్ రావు



**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** ఎన్మనబెట్ల గ్రామం లో పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. మల కురుమయ్య. కింద పడి కాలు విరగడం ఇట్టి విషయాన్ని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారినిపరామర్శించారు, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లప్పుడు అండగా ఉంటామని మనోధైర్యం చెప్పడంజరిగింది. బాలస్వామి గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని చెప్పారు. కోళ్ల వెంకటేష్ తండ్రి కోళ్ల సవాల్ కిష్టయ్య నిన్న మరణించటం జరిగింది. ఈ విషయం తెలుసుకుని బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అలంపూర్ సురేందర్ రావు. గోవింద్ గౌడ్. మాలే భాస్కర్ గౌడ్ .బేవిని ధర్మయ్య. తుమ్మరాజుల నాగరాజు, మరియు బీఆర్ఎస్ నాయకులు పాశం రామకృష్ణ యాదవ్, మంచాల వెంకటయ్య, ఆటో రాముడు, మీసాల కురుమయ్య గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బచ్చలకూర అరుంధతి ఎన్నో విజయాలను సాధించాలి

– పేద ప్రజలకు వైద్య విద్యా పరవ ఆదుకోవాలి

– జాంబవంతుని వారసురాలు అయిన అరుంధతి

– పేరు పెట్టుకున్న బచ్చల కూర అరుంధతి ఓపెన్ కేటగిరిలో ఎంబీబీఎస్ సీటు



**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** కుడికిల్ల గ్రామానికి చెందిన బచ్చలకూర కుర్మయ్య ఉషనమ్మ దంపతుల కుమార్తె అయినటువంటి అరుంధతి. దళిత జాతిలో పుట్టి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఓపెన్ కేటగిరిలో ఎంబిబిఎస్ సీటును సాధించి. సొంత గ్రామానికి 30 కిలోమీటర్ల సమీపంలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు రావడం దళిత జాతికే గర్వకారణము. బచ్చలకూర అరుంధతి ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా దళిత జాతి బిడ్డలకు అభినందనలు. భూమి పుట్టక ముందుకు పుట్టిన జాంబవంతుని వారసురాలైన అరుంధతి. ఆ పేరు పెట్టుకున్న పచ్చల కూర అరుంధతి పేరుకు తగ్గట్టే న్యాయం చేసిందని అభినందించిన. ఎం ఈ ఎఫ్. డివిజన్ అధ్యక్షులు కారింగి నరసింహ మాదిగ మాట్లాడుతూ. బచ్చలకూర అరుంధతి ఎన్నో విజయాలను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదిగి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను వైద్య పరంగా విద్య పరంగా ఆదుకోవాలి. స్థానికంగా ఉన్న కొల్లాపూర్ ప్రజలకు ఉచిత సేవ అందించాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్న కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ మాదిగ. అనంతరం తెలంగాణ రాష్ట్ర బహుజన ఎంప్లాయిస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బంకలి వెంకటేశ్వర్లు. ఎంబీబీఎస్ సీటు సాధించిన అరుంధతిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో. ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ బి రమేష్. ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జరిగే ప్రజావాణి రద్దు

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల అక్టోబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమము తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పిటిసి,ఎంపిటిసి,గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల సందర్భంగా,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని తెలియజేశారు.

## దుర్గామాత దేవికి చండీయాగం

భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత దేవికి చండీయాగము ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు చండీయాగంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శమీ వృక్షం మండపం లోపల అమ్మవారిని అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించారు. మండపం బయట యజ్ఞం గుండం నిర్వహించి యజ్ఞానికి భక్తులు యజ్ఞం. చుట్టు మూడు సార్లు తిరిగి భక్తులు భక్తితో మొక్కుకున్నారు. యజ్ఞానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి భక్తులు తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. తీర్థప్రసాదాలు అన్న భోజనాలు కార్యక్రమాలు మండపంలో భక్తులకు ఆలయ కమిటీ అధ్వారంలో నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పాలాభిషేకాలు పూజ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు అమ్మవారికి చండీయాగాలు కుంకుమార్చనలు టెంకాయ పాలతో అభిషేకాలు నీళ్లతో అభిషేకాలు సమర్పించుకున్న భక్తులు. తదుపరి అమ్మ వారిని ముగింపు ఊరేగింపుతో నిమగ్నక నిమగ్న కార్యక్రమాలు చేపట్టారు ఆలయ కమిటీ భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని చివరి దర్శనం చేసుకున్నారు, కార్యక్రమంలో. కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు చిన్నారులు యువత తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**మల్దకల్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి డివిజన్):** గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సీ కాలనికి చెందిన పేర పోగు శాంతిరాజు(36)కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారని కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు తన ఇంటి దగ్గరనే కొళాయి నీళ్లను పట్టుకుంటున్న సమయంలో హఠాత్తుగా గుండెలో నొప్పి వచ్చిందని తన భార్యకు చెప్పడంతో శాంతి రాజు తన స్నేహితులు కలిసి గద్వాల ప్రభుత్వ హాస్పటల్ లకు తీసుకువెళ్లారు. హాస్పటల్లో చికిత్స పొందుతూ,ఉదయం 9 గంటలకు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు.



### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## బాసు హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 04:** గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు మరియు పార్టీ నాయకులతో కలిసి అనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా తన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమరవాయి కృష్ణారెడ్డి,పటేల్ జనార్ధన్ రెడ్డి,బీచుపల్లి, రాజారెడ్డి, మోనేష్, వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, మద్దిలేటి,తిమ్మప్ప గౌడ్,పూడూరు అంజి, చిన్న యాదవ్, గోవర్ధన్, రాము పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

### శ్రీ స్వయంభూ

## తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న డిఎస్పి



**మల్దకల్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి)** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి మొగులయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు, అర్చకులు మధుసూదనాచారి, రవి ఘనంగా స్వాగతం పలికి, దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నందీకర్, పట్వారి అరవిందరావు, చంద్రశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

### చక్ర తీర్థస్నానంతో ముగిసిన

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):** పదకొండు రోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి చక్రస్నాన ఉత్సవంతో ముగిశాయి. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవాడలో కొలువుతీరిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ద్వాదశి సందర్భంగా తెల్లవారుజామున ఐదు గంటలకు సుప్రభాతం, పంచామృతాభిషేకంతో పాటు స్వామివారికి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు బ్రాహ్మణవాడలోని ఉత్తరాది మఠం ఆవరణలో ఉన్న చెడుడు బావిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి బ్రాహ్మణులు వేద మంత్రాలతో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ మహిళలు స్వామివారి ఉత్సవమూర్తులకు మంగళారతులు ఇచ్చారు. దసెప్టెంబర్ 22న ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ శనివారం అర్చకులు వంశి జోషి చేసిన ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన ధర్మకర్త శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ 11 రోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకిలో పురవీధుల గుండా ఊరేగినందున నేటితో ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవ మూర్తులకు ఆగమ శాస్త్రం ప్రకారం చక్రతీర్థ స్నానం చేయించడంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## జిలుగుల గ్రామంలో దొంగ స్వాముల బాగోతం

– చాకచక్యంగా పోలీసులకు పట్టించిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్ గౌడ్




**ఎల్కతుర్తి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామంలో దొంగ స్వాముల బాగోతం కలకలం రేపింది రెండు రోజుల క్రితం హనుమాన్ మాల వేసుకున్న స్వామిగా ఒకరు గ్రామంలో తిరుగుతూ ప్రజల వద్ద నుంచి డబ్బులు దోచుకెళ్లిన ఘటనకు కొనసాగింపుగా శనివారం ఉదయం అయ్యప్ప మాల వేసుకున్న మరో వ్యక్తి మహిళ వద్ద నుంచి రూ: 3500 రూపాయలు నగదు తీసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు అపరమత్తమై దొంగ స్వామిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్ గౌడ్ పోలీసులకు ఫోన్ చేయగా చాక చాక్యంగా సంఘటన స్థలానికి చేరుకొని దొంగ స్వాములను అప్పగించారు. బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ. ఈ ఘటనపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి మోసగాళ్లను కఠినంగా శిక్షించాలని కోరారు. గ్రామంలో జరుగుతున్న ఈ తరహా సంఘటనలపై పోలీసులు పర్యవేక్షణను పెంచాలని రావుల ప్రదీప్ గౌడ్ గ్రామస్తులు ఈ సందర్భంగా అభ్యర్థించారు.

## గ్రామాల అభివృద్ధి ప్రజలకు సేవకుడిగా ఉండాలి

– దళిత బహుజన ఫ్రంట్ (డీబిఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్




**ఆత్మకూరు, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచులు గ్రామాల అభివృద్ధి ప్రజలకు సేవకుడిగా ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబిఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో కొమ్ముల కరుణాకర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి గ్రామాలకు సేవకుడిగా ఉండాలని ఓటు వేసి నిజమైన సేవకుడుని గెలిపించాలని డబ్బు, మద్యం తదితర వస్తువుల ఆశపడి మీ అమూల్యమైన ఓటును అమ్ముకోకండి.. ఈ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కును మనం దుర్వినియోగం చేసుకొకూడదని మంచి వ్యక్తి కోసం మనందరి అభివృద్ధి పనుల కోసం పరితపించే నాయకున్ని ఎన్నుకోవాలని స్వార్థం, నిస్వార్థ నాయకున్ని ఎన్నుకోవాలని కులమతం బేదాలు లేని నాయకుడుని ఎన్నుకోవాలని సంక్షేమ పథకాలు అందరికీ అందించే దిశగా పార్టీలకు అతీతంగా పనిచేసే నాయకుడిని బలమైన క్షేత్రస్థాయిలో అనుభవం కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలు మహిళలు పురుషులు ఉద్యమ నాయకులు ప్రజాసంఘాలు ప్రతి ఊర్లో ప్రతి నియోజకవర్గంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉండే విధంగా ప్రజలు ఐక్యమైన నిర్ణయంతో ముందుకు సాగాలని ఓటర్లకు సూచించారు.

## సీనియర్ జర్నలిస్టు సుభాష్ గౌడ్ తొలి వర్ధంతి




**హసన్ పర్తి, అక్టోబర్–04(ప్రజాజ్యోతి):** సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ గౌడ్ తొలి వర్ధంతి కార్యక్రమం శనివారం బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ ఉద్యానవనంలో జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదర్శ కళాశాల అధినేత బూర విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మార్క విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు బిఆర్ లెనిన్, చిలుముల సుధాకర్, తడక రాజ్ నారాయణ, గడ్డం కేశమూర్తి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పొగాకుల అశోక్, దొంతు నవీన్, వేణు, మచ్చిక అరుణ్, యాకన్న, సుభాష్, శ్రీనివాస్, జితేందర్, తిరుపతి, పవన్, ఆదర్శ్, రమేష్, న్యాయవాది బత్తిని రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు సిఐ హెచ్చరిక



**ఆత్మకూరు, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** రౌడీ షీటర్లను ఆత్మకూరు సిఐ సంతోష్ హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనియ సంఘటనల్లో పాలు పంచుకోవద్దని సూచించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రానికి చెందిన నలుగురు రౌడీ షీటర్లను బయండోవర్ చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి దచ్చర్యలకు పాల్పడ కుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలని తెలిపారు. ఎన్నికల సమ యంలో ఏ చిన్న సంఘటన జరిగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వామి వారిని దర్శించుకున్న సిసిఎఫ్



**కాళేశ్వరం, అక్టోబర్ 4.ప్రజాజ్యోతి :** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని కాళేశ్వరం సర్కిల్ సి సిఎఫ్ (ఫారెస్ట్)బి ప్రభాకర్, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆయన ఆలయం ముందుకు చేరుకోగానే ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. స్వామివారి ఆలయంలో అభిషేకం పూజలు జరిపారు. అమ్మవారిని దర్శించుకున్నఆయనను ఆలయ అర్చకులు వేద పండితులు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించారు, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట అటవీ శాఖ అధికారులు సిబ్బంది వున్నారు.

# నీతి నిజాయితీ గల అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలి

– నోట్లతో ఓట్లు కొనే వారిని ప్రజలు తిప్పికొట్టాలి
– కర్రె బిక్షపతి, జిల్లా సిపిఐ కార్యదర్శి
– నేదునూరి జ్యోతి, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు




**హసన్‌పర్తి, అక్టోబర్–04(ప్రజాజ్యోతి) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నీతి, నిజాయితీ గల అభ్యర్థులను గెలిపించాలని, నోట్లతో ఓట్లు కొనేవారిని తిరస్కరించాలని హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల సిపిఐ ప్రధాన కార్యకర్తల సమావేశం శనివారం ఎల్లాపూర్ గ్రామంలో దోమ రాకేష్, మజ్జిగ అజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ, దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్దం పూర్తిచేసుకుంటోందని, డిసెంబర్ 26, 2025న ఖమ్మంలో శత వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయని తెలిపారు. శ్రామిక, రైతు, కూలీ వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటాలు చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు, ఓటు చోరీ చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పదేళ్లుగా జీఎస్టి పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని, ఆ డబ్బులు తిరిగి ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పరిరక్షకులైన న్యాయవ్యవస్థ, సిబిఐ, గవర్నర్ పదవి, రాష్ట్రపతి పదవులను కేంద్రం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కొత్త కోటీశ్వరులకు పదిహేను లక్షల కోట్ల అప్పులు రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. చిన్న, సన్నకారు రైతులు లక్ష, పది లక్షల అప్పులు తీరకపోతే వారి ఆస్తులు జప్తు చేస్తూ, ధనికులకు మాత్రం అప్పులు మాఫీ చేయడం అన్యాయమని అన్నారు. ఈ సమావేశంలో బిసి హక్కుల రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, సిపిఐ సీనియర్ నాయకులు మోతిలింగారెడ్డి, మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ నాయకులు సాంబయ్య, జక్కుల సాంబరాజు, మడిపల్లి గిన్నారపు రాజు, అనంతసాగర్ దాసు, వంగపాడు నాంపల్లి లక్ష్మయ్య, నేదునూరి రామచందర్, నేదునూరి చేరాలు, దోమ రాజమౌళి, వంగపాడు వెంకటేష్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్డు పట్టించుకోని అధికారులు


తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్




**భీమదేవరపల్లి అక్టోబర్ (4 ప్రజాజ్యోతి) :** బికొత్తకొండ గాంధీ విగ్రహం నుండి మల్లంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.. కొత్తకొండ గాంధీ విగ్రహం నుండి కొత్తకొండ టర్నింగ్ వరకు గత మూడు నాలుగు సంవత్సరాల నుండి గుంతలలో మట్టి నింపడం జరిగింది కానీ వర్షం కొట్టడం వల్ల రోడ్డుపై ఉన్న నీరు కొన్ని ఇండ్ల ద్వారా వచ్చే నీటి వల్ల రోడ్డు గుంతలు పడడం అందువల్ల వాహనదారులు ,పాదాచార్యులు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. కొత్తకొండ నుండి ధర్మారం వరకు కొత్తకొండ గ్రామానికి సంబంధించిన వ్యవసాయదారులు ఉదయం నాలుగు గంటలకు పాలు తీసుకొని పాల కేంద్రాలకు చాలామంది వస్తారు రాత్రి సమయంలో కొత్త కొండ నుండి ధర్మారం, మల్లంపల్లి, హుస్నాబాద్ వరకు గ్రామాలకు పోవడం జరుగుతుంది గుంతల మయమైన రోడ్డుపైన ఇసుక మట్టి బురద పేరుకపోవడం వల్ల తెలవని కొంత మంది వాహనదారులు అదుపు తప్పి పడుతున్నారు, తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతున్నాం కొన్ని సంవత్సరాలుగా చూసిన గుంతలు ఆ విధంగానే ఉంటున్నాయి అడగకపోతే అమ్మయినా అన్నం పెట్టదు గుంతలు ఉన్నాయని మనం చెప్పకపోతే అధికారులు గుంతలు చూసి చూడనట్టు ఇక ప్రజల సమస్యలను పాదాచారుల వాహనదారుల కు అంతరాయం కలగకుండా వార్తను పంపించడం జరుగుతుంది ఇప్పటికైనా దీనిపైన చర్యలు తీసుకొని గాంధీ విగ్రహం దగ్గర నుండి కొత్తకొండ నర్సరీ వరకు డబుల్ సిసి రోడ్డు వేస్తేనే వాటర్ స్టోరేజ్ కాకుండా ఉంటుంది ఎక్కువ వర్షాలు పడటం వల్ల గుట్ట పైనుండి నర్సరీ అనుకొని ఉన్న తార్ రోడ్డు నుండి నీరు జాలు వారుతుంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని కొత్తకొండ నుండి మల్లంపల్లి వరకు డబుల్ రోడ్డు వెయ్యాలని అధికారులను కోరుచున్నాము.

# స్థానిక సంస్థల ఎన్నికలు.. రిజర్వేషన్లతో ఆశావాహులకు నిరాశ..

– గ్రామాల్లో ఆశావహుల ఆందోళన..– గత రిజర్వేషన్ ఆధారంగా ఇప్పటికే రూ.లక్షల్లో ఖర్చు చేసిన నాయకులు



**పర్వతగిరి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించి ఆ దిశగా అడుగులు వేస్తున్నది. దీంతో గ్రామాల్లో సందడి మొదలైనప్పటికీ రిజర్వేషన్లు మాత్రం ఆశావహులను కలవర పెడుతున్నాయి. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల అధిష్టానాలు ఆశావాహులతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ పదవులకు పోటీ చేయాలనుకున్న చాలామందికి రిజర్వేషన్లు మారడంతో నిరాశ ఎదురైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ నాయకులతో సమావేశాలు నిర్వహించి, పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాయి. రిజర్వేషన్ల కారణంగా టికెట్లు దక్కని ఆశావహులు పార్టీకి ఎంతవరకు మద్దతు ఇస్తారనేది వేచి చూడాలి.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పైచేయి సాధించేలా ప్రధాన పార్టీల సన్నాహాలు :** త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ఎజెండాగా ప్రధాన పార్టీలు ముందుకెళ్తున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ దఫా ఎన్నికల్లోనూ జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలపై గులాబీ జెండా ఎగురవేసేలా పక్కా వ్యూహంతో పనిచేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీకి గట్టిగా షాక్ ఇచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. అయితే ఇప్పటికే పలు మండలాల్లో సమావేశాలను నిర్వహించిన బిజెపి పార్టీ జిల్లా అంతటా మండలాల వారీగా బిజెపి శ్రేణులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో గెలుపొందేందుకు సమాయత్తం చేయనున్నారు.

జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేతో టచ్‌లో ఉంటూ తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఆయా మండలాల్లో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులుగా బరిలో దింపే వారిలో స్థానికంగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉండడంతోపాటు బలమైన అభ్యర్థినే బరిలోకి దింపాలని బిజెపి యోచిస్తున్నది. అయితే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రతిపక్ష పార్టీలకు దీటుగా బలమైన అభ్యర్థులనే పోటీలో దింపేందుకుగాను అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుంది. కాంగ్రెస్ నుండి పోటీ చేసేందుకు ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తుండడంతో అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తినే బరిలోకి దింపేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వంపై యూరియా కొరత విషయమై రైతుల్లో వ్యతిరేకత ఉండడంతో ఆ పార్టీ నాయకుల నుండి విముఖత చూపుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అంతుచిక్కని జనం నాడి ఆఖరికి ఏ పార్టీ అభ్యర్థుల వైపు మొగ్గు చూపునుందో ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

– ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు...
– ప్రశ్నిద్దాం బాకీ వసూల్ చేద్దాం...
– మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..




**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 4 :** రాష్ట్ర ప్రజలను మోసపూరిత హామీలను ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాని గుణపాఠం చెప్పేలా కాంగ్రెస్ పార్టీ కార్డ్ ను బ్రహ్మాస్త్రంగా పార్టీ కార్యకర్తలు నాయకులు ఉపయోగించుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.రేగొండ మండలం రూపురెడ్డి పల్లె, దమ్మన్నపేట గ్రామాల్లో శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్ బాకీ కార్డులను కార్యకర్తలతో కలిసి ఇంటింటా పంపిణీ చేశారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ చేస్తున్న ఈ మాయ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటి వరకు ఒక్కో వ్యక్తికి ఆసరా పింఛన్ పెంపు,వికలాంగుల పెంపు బాకీలతోపాటు, రైతు కూలీలకు 12000, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు లకు ఎంత బాకీ పడ్డాదో తెలియచేస్తూ రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి,దమ్మన్నపేట గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి బాకీ కార్డు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ వద్దకు వచ్చినప్పుడు మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించాలని కోరుతూ ప్రచారం అనంతరం గ్రామాలలో ముఖ్య కూడలి వద్ద సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారాన్ని స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఇంటింటికి కార్డు అందజేసి బ్రహ్మాస్త్రంగా ఉపయోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తో పాటు మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఇంగే మహేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మాదాటి కరుణాకర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట సుధాకర్, బండి భద్రయ్య, మాజీ సర్పంచులు పగడాల ఐలయ్య, పెరుమండ్ల తిరుపతి,బూడిదల సుధాకర్, రాజు, రూపురెడ్డి చంద్రారెడ్డి, రియాజ్ పాష, పల్నాటి శ్రీనివాస్,పేరాల ప్రశాంత్ రావు, ముద్దమల్ల సమ్మయ్య, బానోతు వినోద్ కుమార్, గోగుల చంద్రకర్ రెడ్డి, పలువురు టిఆర్ఎస్ శ్రేణులు గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల కేంద్రం ఖాతాదారుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పులి రాజశేఖర్



**సంగెం,అక్టోబర్04(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కర్దూరి సంజీవ్ కుటుంబానికి సంగెం పాలకేంద్రం సేకరణ పులి రాజశేఖర్ పాల ఖాతాదారులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయం వారి కుమారులు రాకేష్,వెంకటేష్,లకు రూపాయలకు 5,000/–నగదు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా పాలకేంద్రం ఖాతాదారుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని పులి రాజశేఖర్ భరోసా అందించారు.ఈ కార్యక్రమంలో పాల కేంద్రం రైతులు గోలి అశోక్,సింగం రాజు,యార,శ్రీకాంత్,ఎరుకల శంకర లింగం,పెంతల శ్రవణ్,పెల్లి శంకర్ గ్రామ నాయకులు యార బాలకృష్ణ,జున్న రాజు యాదవ్,హరీష్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తివిద్య బ్యూటీ అండ్ వెల్నెస్ పై అవగాహన



**చెన్నారావుపేట అక్టోబర్ 4(ప్రజాజ్యోతి) :** చేన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులకు నర్సంపేటలోని పావని బ్యూటీ పార్లర్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ కోర్టులో భాగంగా ఇంటర్న్షిప్ పై పావని బ్యూటీ పార్లర్ లో మేని క్యూర్ పెడిక్యూర్ త్రెడ్డింగ్ వ్యాక్సింగ్ వివిధ రకాల మేకప్ ఫేషియల్స్ హెయిర్ స్టైల్స్ మెహందీ ఎలా చేయాలి అనవగాహన వంటి అంశాలపై విద్యార్థులకు 10 రోజులపాటు అవగాహన కల్పించామని ఒకేషనల్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఉపాధ్యాయురాలు జీ.పావని తెలిపారు . అలాగే %రీరీబి% నుండి కోఆర్డినేటర్లు బ్యూటీ అండ్ వెల్నెస్ ఎడ్యుకేషన్ కోర్సులకు చాలా మంచి డిమాండ్ ఉంది అందరూ మంచిగా సెలూన్ లో సెట్ అవ్వాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టజ్యోతి ఒకేషనల్ కోఆర్డినేటర్ శివ సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ సాంబారి రాజుగారు బ్యూటీ పార్లర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బరిలో జెడ్పిటిసి పీఠంపై పెద్దల కన్ను...

– జెడ్పిటిసి ఎన్నికల బరిలో గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతున్న మాజీ ఎంపిటిసి దొంతి ఉమా తిరుపతి రెడ్డి.
– అనుభవం ఉన్న వారిని గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయి అంటున్న దొంతి తిరుపతి రెడ్డి.
– గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది..



**చెన్నారావుపేట అక్టోబర్ 4(ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి జనరల్ లేడీ అవడంతో వాడ వాడన ఒకచోట నలుగురు చేరితే ఎన్నికల విషయమై చర్చ జరుగుతుంది. ఈ బరిలో నిలిచేది ఎవరు..? గెలుస్తారా..? లేదా..? అనే విషయాలే వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొందరు నేతలు ఓటర్లను వారి వైపు తిప్పుకోవడానికి దసరా పండుగను వినియోగించుకున్నట్లు సమా చారం. బరిలో నిలబడి ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఇప్పటినుంచే ఓటర్లపై గురిపెట్టి ప్రయత్నిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా జెడ్పిటిసి పదవులపై బడా నేతల కన్ను ఉన్నట్లు గ్రామస్తులు చెవులు కొరుక్కుంటున్నారు. ఈ జెడ్పిటిసి ఎన్నికల బరిలో మాజీ ఎంపిటిసి దొంతి ఉమా తిరుపతి రెడ్డి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన దొంతి తిరుపతిరెడ్డి సతీమణి మాజీ ఎంపిటిసి దొంతి ఉమా స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి బరిలో నిలబడి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం... గతంలో దొంతి ఉమ ఎంపీటీసీగా గెలుపొంది పలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై పదవులపై అనుభవం ఉన్నందున ఇప్పుడు జరగబోయే స్థానిక ఎన్నికల జడ్పిటిసి బరిలో నిలబడి గెలుపొంది ప్రోటోకాల్ సమస్యలు రాకుండా మండలంలోని అభివృద్ధి పనులపై ప్రత్యేక చొరవ చూపి సాధించిపెట్టి మండలంలో తనకంటూ ఒక మంచి గుర్తింపు తెచ్చుకొని తన పేరును నిలబెట్టుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. మాజీ ఎంపిటిసి దొంతి ఉమా తిరుపతి రెడ్డి స్థానిక ఎన్నికల జెడ్పిటిసి బరిలో నిలబడి పోటీ చేస్తే పతార్థులకు గట్టి పోటీని ఇవ్వడం ఖాయమని గ్రామస్తులు అనుకుంటున్నట్లు సమాచారం.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**టేకుమట్ల అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన సాధ ఓదెలు కుటుంబానికి గ్రామ ప్రజల సహకారముతో 105117/–రూపాయలను వారి కుటుంబానికి అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించినారు. ఈ కార్యక్రమములో తోట గట్టయ్య, పోతనవేన ఐలయ్య, తోట మహేందర్,తోట సాగర్, అబ్బేంగుల రమేష్, కూచన రవీందర్, పుట్ట నరేష్, అంతనగిరి రమేష్, ముత్యాల రవిందర్, పెద్దోజు రమణాచారి, దానవేన ఐలయ్య, బండి కొమురయ్య, సదా రఘు, చిలుక రమేష్, సాద రమేష్, మధునయ్య సుధాకర్, పెద్దోజు కార్తిక్, మూడెడ్ల శ్రీను, దానవేని ఓదెలు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**టేకుమట్ల అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** మండలంలోని దుబ్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించినారు.వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి. అలాగే మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామంలోని బండెల వెంకటేష్,రాజేందర్‌ల తల్లి సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.వారివెంటమాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపీటీసీ ఆది రఘు, ముఖ్య నాయకులు బందెల నరేష్, కొలిపాక రాజయ్య, ఉద్దమారి మహేష్, పోతనవేణి ఐలయ్య, ఒరంగంటి సధాకర్, మారం లింగారెడ్డి, నానవేణి కుమార్, రవీందర్,శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శోక సముద్రమైన తుంగతుర్తి

**ముగిసిన దామోదర్ రెడ్డి శకం**

**దామోదర్ రెడ్డి జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయం**

**జై దామన్న నినాదాలతో హోరెత్తిన అభిమానం**

**దామోదర్ రెడ్డికి నివాళు లర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు**

**తుంగతుర్తిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి**

తుంగతుర్తి, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో విశేషమైన పాత్ర పోషించిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నేటి తో శకం ముగిసింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. దామోదర్ రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాల్లోని ఆయన అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజానీకం లోతైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ, స్థానిక సమస్యల పరిష్కారంలోనూ ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. దామోదర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పలువురు మాట్లాడారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి



రాజకీయ జీవితం దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా సాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన నమ్మకంతో పనిచేసిన ఆయన ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారనీ, మొదట తుంగతుర్తి, తరువాత





సూర్యాపేట నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల అభివృద్ధికి కృషి చేశారన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి, సచివాలయం లోనూ, అసెంబ్లీ లోనూ తెలంగాణ రైతుల, పేదల, వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రతిభావంతంగా లేవనెత్తేవారనీ గుర్తు చేశారు. దామోదర్ రెడ్డి నాయకత్వంలో ప్రాంతీయ అభివృద్ధి కోసం అనేక పథకాలు రూపుదిద్దు కున్నాయన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు, ఆయన కృషి, ప్రజా సమస్యలపై అవగాహన భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. దామోదర్ రెడ్డి మరణం తెలంగాణ రాజకీయ రంగానికి పెద్ద లోటనీ, ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ అనేక రాజకీయ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంతాపం వ్యక్తం చేశారు. దామోదర్ రెడ్డి అంత్యక్రియల ఏర్పాట్లను ఎస్పీ నరసింహా పర్యవేక్షణలో డీఎస్పీ ప్రసన్న కుమార్, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు బందోబస్తు నిర్వహించగా పోలీస్ గౌరవ వందనం అధికారుల అంచనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు.శనివారం తుంగతుర్తిలో



నిర్వహించిన అంత్యక్రియల్లో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల



శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రోడ్లు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, ఎమ్మెల్యే లు జగదీశ్వర్ రెడ్డి,వేముల వీరేశం,నాయిని రాజేందర్ రెడ్డి, ఉత్తం పద్మావతి,యశ్ శ్విని రెడ్డి, బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి,ఎంపీ గుత్తా అమిత్ రెడ్డి,ఎమ్మెల్సీ లు శంకర్ నాయక్,నల్లిగంటి సత్యం,మాజీ ఎంపీలు వి. హనుమంత రావు,బూర నర్సయ్య గౌడ్, సిరిసిల్ల రాజయ్య, పటేల్ రమేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీవో వేణు మాధవరావు, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి, పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, దొంగరీ గోవర్ధన్, రేతినేనీ శ్రీనివాసరావు,కుటుంబ సభ్యులు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజలు, రాజకీయ సహచరులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు నివాళులర్పించారు.

## ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి ఒక్కరూ "మానసిక ఆరోగ్యం"



పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 4 నుండి 12 వరకు "మానసిక ఆరోగ్యం-శ్రేయస్సు" పై లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ వారు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు ఎదో రకంగా మానసికంగా బాధపడుతున్నారని, మరికొందరు మానసిక వత్తిడికి లోనవుతున్నారన్నారు. అయినప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక వత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని, స్మార్ట్ ఫోన్ ను సాధ్యమైనంతగా తగ్గించాలని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ను పక్కన పెట్టాలన్నారు. పెద్దలు సైతం రాత్రి సమయాలలో వత్తిడి లేకుండా ఉన్నప్పుడే మంచి నిద్రతో పాటు, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.
మానసిక ఆరోగ్యం పై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని ,మానసిక ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయపు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లోను కాకుండా ఉండడమే ముఖ్యమని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండెజబ్బులతో చనిపోతున్న విషయాన్ని మనం గమనిస్తున్నామని, మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురి కావడం జరుగుతున్నదని, ఈ వత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢంగా ఉండేలా చూసుకోవాలని, మెదడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని, ఇందుకు గాను తప్పనిసరిగా ఒత్తిడి కల్పించని



అంశాలను చదవాలని చెప్పారు. పోటీ పరీక్షలు, ఇతర అంశాలలో పేద పిల్లలకు సహాయం చేసేందుకు నల్గొండలో ఒక టౌన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయంలో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు.
లయన్స్ క్లబ్ లాగా అందరూ ముందుకు వచ్చి సామాజిక సేవా పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి గీత కార్మికునికి మొబైల్ కిట్టు,మోటార్ సైకిల్ తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలి

నార్కట్ పల్లి, అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి): కళ్ళు గీత కార్మిక సంఘం 4వ మండల మహాసభ కొప్పు శ్రవణ్ గారి అధ్యక్షతన గౌడ సంఘం భవనంలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న 12కోట్ల 60 లక్షల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రతి గీత కార్మికునికి 50 సంవత్సరాలకు పెన్షన్ మంజూరు చేయాలని 560 జీవో ప్రకారం తాటి ఈత వణాలు ప్రభుత్వం పెంచి ఇవ్వాలని ప్రతి జిల్లాలో నిర ప్రాజెక్టు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని అన్నారు. అట్లాగే కల్లుగీత కార్మిక సంఘం కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసి గీత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొప్పు శ్రవణ్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా అంతటి



సత్యనారాయణ గౌడ్, పుల్లెంల లింగయ్య, ముద్దం అంజయ్య,నిమ్మరకోటి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి కంట్ల మహేశ్వర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా మాడగొని సైదులు, ఉడతల శ్రీనివాస్,బస్తాల రాములు,బొడిగ నరసింహ, 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో నరసింహ,గోపగోని శ్రావణ్, శివ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిచి పూర్వ వైభవం తేవాలి

వలిగొండ అక్టోబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రస్తుతం జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించి పార్టీకే పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని సాయిగణేష్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అల హామీలు ఇచ్చి ప్రజలను మోస%శీ% చేశారని అన్నారు. ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పూత గడుపుతున్నారని, ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం సూన్యం అని అన్నారు. అనంతరం జంగారెడ్డిపల్లె,చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన వారు 25 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి,పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,మొగుళ్ళ శ్రీనివాస్, సంజీవ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా, సురకంటి వెంకట్ రెడ్డి, మద్రి వెంకటేష్, బండ నరేష్, ఎండి అఫ్రోజ్, శివరాత్రి వెంకటేష్, శివరాతి శ్రీనివాస్, ఆలకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నాగార్జునసాగర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు, శనివారం స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలన్ కాలనీ ఆంజనేయస్వామి పుష్కర ఘాట్ దిగువ భాగంలో సుమారు యాభై మీటర్ల దూరంలో గుర్తుతెలియని మృతదేహం కృష్ణా నది ఒడ్డున,మృతదేహం



గుర్తించినట్లు తెలిపారు, మృతదేహం పురుషుడు గ గుర్తింపు ఆయన వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది,మృగదేహం రంగు చామనఛాయ కలర్ ఆయన వేసుకున్న దుస్తులు నలుపు రంగు షార్ట్ ఉంది మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి దుర్వాసన వస్తుంది,మరణించి సుమారు వారం రోజులు అవుతుందని పోలీస్ నిర్ధారించారు.

## అవకాశం ఇవ్వండి.. పోటీ చేస్తా

మునగాల అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):



మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన కొచ్చర్ల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మండల నాయకులు అవకాశం ఇస్తే జడ్పిటిసి గా పోటీ చేస్తానని మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా నేను ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన వాడిని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడిగా పనిచేస్తూ నేను మరియు నా కుటుంబం గడిచిన 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కి అనేక రకాలుగా ప్రత్యక్ష పరోక్ష రాజకీయ ఎన్నికలలో గడిచిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై అహర్నిశలు కృషి చేశానని కావున మండల నాయకులు ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాకు అవకాశం ఇస్తే జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పార్టీ పెద్దలను కోరారు.

## కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధారి పరమేష్

భువనగిరి అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం ఉపాధ్య క్షులుగా ఆలేరు



మండలం సాయి,గూడెం గ్రామానికి చెందిన గంగ దారి పరమేశ్ ను భువనగిరి,లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పరమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్ష పదవి కి ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు తన వంతు బాధ్యతగా కుమ్మరి సంఘం బలోపేతానికి పాటు పడతా నన్నారు.రాష్ట్ర జిల్లా కమిటీల సూచన ప్రకారం కుమ్మరి హక్కుల పోరాటానికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ కార్యదర్శి దరిపెల్లి నవీన్ కుమార్ ల తోపాటు బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లి దండ్రుల చెంతకు చేర్చిన చైల్డ్ వెల్ఫేర్ కమెటీ చైర్మన్ బండారు జయశ్రీ

భువనగిరి,అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి): ఆలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది,తప్పిపోయిన, 09సం రాల




బాలుడిని,గుర్తించి బాలల సంక్షేమ సమితి, భువనగిరి,వారికి సమాచారం ఇచ్చి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఆశ్రయం కల్పించడం జరిగింది. బాలుడు రాజమండ్రి జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించి బాలుడి యొక్క తల్లి కి సమాచారం ఇవ్వడం జరిగిందని చైర్మన్ బండారు జయశ్రీ తెలిపారు.దీంతో బాలుడి తల్లి బాలల సంక్షేమ సమితి వద్దకు రావడంతో బాలుడిని తల్లి కి అప్పగిం చడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్ మరియు,డిసిపి యు విభాగం చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవాలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తుంగతుర్తి,(జాజిరెడ్డి గూడెం), అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా చూడాలని, ఈ విషయంలో గర్భిణీలకు సైతం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం ఆయన అర్వపల్లి ప్రాధమిక



ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా తనిఖీ చేశారు.ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పి హెచ్ సి ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి రిజిస్టర్ లు, రికార్డ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## లోకల్ బాడీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

### జడ్పిటిసి ఆర్వో, డీఈఈ పిఆర్ వెంకట హర్ష

మునగాల అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి): లోకల్ బాడీ ఎన్నికల దృశ్య మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయమై మునగాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో



గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ నాయకులతో ఎన్నికల పరివర్తన నియమావళి సమావేశ కార్యక్రమాన్ని మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్వో, డీ ఈ ఈ పి ఆర్ వెంకట హర్ష, తాసిల్దార్ సరిత, ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోమవారం కలెక్టరెట్ల
# ప్రజావాణీ కార్యక్రమం

**కామారెడ్డి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** ఈనెల 6వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 25 లో ప్రజలనుండి ఆర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గాంధారికి నేడు
# మాజీ మంత్రి హరీష్ రావు రాక



**గాంధారి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** గాంధారి మండల కేంద్రానికి నేడు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరుకానున్నారని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు. గాంధారి మండల బీఆర్ఎస్ కార్యకర్తలతో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశానికి హరీష్ రావు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు గాంధారి సొసైటీ నుండి హరలే గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే సురేందర్ పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే భూపతి
# రెడ్డిని పరామర్శించిన విజి గౌడ్



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన వీజీ గౌడ్.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని శనివారం పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్. సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి వెంట రూరల్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ
# చైర్మన్‌ను ప్రమర్శిచిన మానాల



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ను శనివారం రోజున నాగపూర్ గ్రామంలో ని అయన స్వ గృహం లో డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కలిసి పరమర్శించరు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సుంకేట్ రవి, బుచ్చన్న, లు ఉన్నారు.

# ఆపదలో అతివలకు అండగా షీ టీం

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పీ సాయి చైతన్య

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)** మహిళలు, చిన్నారుల భద్రతకై నిజామాబాద్ షీ టీం నిరంతరం సేవలందిస్తున్నదని పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. తెలిపారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రాత్రి వేళల్లో రద్దీ ప్రాంతాల్లో ఆకతాయిలను అదుపు చేస్తూ మహిళల రక్షణకు షీ టీం బృందం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ నెలలో మహిళలను



వేధించిన 19 కేసులు నమోదు, గత నెలలో 80 హాట్స్పాట్ ప్రాంతాల్లో తనిఖీలు, 11 ఈ-పెట్టీ కేసులు నమోదు, 07 కౌన్సిలింగ్ సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 26 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు, విద్యార్థినులకు, చిన్నారులకు చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాలు, గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్‌పై చైతన్యం కల్పించారని కమిషనర్ తెలిపారు. ఆపద సమయంలో సహాయం కోసం షీ టీం బృందాన్ని 8712659795 నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆర్ ఎస్ ఐ శ్రవంతి, హెడ్ కానిస్టేబుల్లు సుమతి, ఆశయ్యా, కానిస్టేబుల్లు విగ్నేష్, శ్రీకాంత్, నాగరాజు, రేఖారాణి, హరితరాణి, రాధిక తదితరులు పాల్గొన్నారు. మహిళలకు, చిన్నారులకు రక్షణగా పోలీస్ శాఖ 24 గంటలు ప్రజల సేవలో ఉంటుందని కమిషనర్ హామీ ఇచ్చారు.

# విఠలేశ్వర ఆలయంలో సత్యనారాయణ వ్రతం, మహా అన్నదానం!







**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో తెలంగాణ పండరిపూర్ గా ప్రసిద్ధి పొందిన శ్రీ విఠలేశ్వర ఆలయంలో మాజీ జెడ్పిటిసి, ఆలయ కమిటీ చైర్మన్ ద్రోణవల్లి సతీష్, లక్ష్మి దంపతులు సత్యనారాయణ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్యనారాయణ వ్రతాన్ని జపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సతీష్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. రోజురోజుకీ భక్తుల సంఖ్య పెరుగుతుండటం సంతోషకరమని అన్నారు. వ్రతం అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఎన్‌సిఈఆర్‌టి ప్రయాస్"తొలి జాబితాలో
# చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టు ఎంపిక



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన (జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి) ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రయాస (ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ ఆస్పైరింగ్ స్టూడెంట్స్) కు చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు గైడ్ టీచర్ శ్రీ ప్రవీణ్ కుమార్ గారి మార్గదర్శకత్వంలో 9 వ తరగతి విద్యార్థినిలు రావుల నిహారిక, పోష బోయిన భవ్యశ్రీ లు రూపొందించిన ప్రాజెక్టు తొలిదశ స్క్రీనింగ్ లో ఎంపికైందని , ఈ ప్రాజెక్టు వివరణను ఇంటర్వ్యూ కమ్ డిమాన్స్ట్రేషన్ రూపంలో ఆన్లైన్లో లో శుక్రవారం నాడు గూగుల్ మీట్ ద్వారా ప్రయాస్ ప్రతినిధులకు వివరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో లిశాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథం పెంపొందించడం, అలాగే శాస్త్రీయ వైఖరులు, విలువలు అలవరచడంలి లక్ష్యంగా ప్రయాస్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఫైనల్ రౌండ్స్‌కి ఎంపికైన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం వారిచే రూ.50,000 ప్రోత్సాహక నిధి అందజేయనుంది. కామారెడ్డి జిల్లా నుండి ప్రయాస్ కు ఒకే ఒక్క ప్రాజెక్టు మాత్రమే ఎంపికైందని అది చిన్న మల్లారెడ్డి ఉన్నత పాఠశాల నుండి కావడం చాలా సంతోషించదమైన విషయం అని, ప్రాజెక్టు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.

# ఐకెపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 4. (ప్రజాజ్యోతి)** శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో వరి పంటల పరిశీలన, ఎరువుల దుకాణాల తనిఖీ





**గాంధారి, అక్టోబర్ 4 (ఆంధ్రజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ గ్రామ శివారులో శనివారం మండల వ్యవసాయ అధికారి రాజలింగం, వ్యవసాయ విస్తరణ అధికారి హారతి కలిసి వరి మరియు పత్తి పంటల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని ఆరా తీసి, రైతులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా అధికారులు వరి పంటలో బాక్టీరియా ఆకుమెండు తెగులు, మొడదరుపు వంటి వ్యాధులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను నియంత్రించేందుకు రైతులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు రైతులకు సూచిస్తూ ం బాక్టీరియా ఆకుమెండు తెగులను నివారించేందుకు ప్లాంటమైసిన్ 80 మి.లీ ం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 గ్రాములు లేదా అగ్రిమైసిన్ 80 మి.లీ ం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 మి.లీ ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు. వ్యవసాయ అధికారి రాజలింగం మాట్లాడుతూ ం పంటలను క్రమం తప్పకుండా పరిశీలించడం, అవసరమైన మందులను సమయానికి వేయడం ద్వారా తెగుళ్లను నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం గాంధారి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను డీఎఓ మోహన్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, గోదాములు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సరఫరా సక్రమంగా ఉందో లేదో వివరాలు సేకరించారు

# గెలిచే వారికే టికెట్లు





**కమ్మర్‌పల్లి అక్టోబర్ 4,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి ఆధ్వర్యంలో శుక్రవారం దేవి గుడి వద్ద కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సుంకెట రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జెడ్ పి టి సి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఒక్కో స్థానం నుండి ముగ్గురి పేర్లను అధిష్టానం కు పంపుతున్నామని అందులో నుండి ఒకరికి టికెట్ ఇస్తామని చెప్పారు. ఎవరికి టికెట్ ఇచ్చినా టికెట్ రాని వారు నిరుత్సాహ పడవద్దని టికెట్ వచ్చిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సుంకెట బుచ్చన్న, జిల్లా అధికార ప్రతినిధి ఎలేటి గంగాధర్, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, జిల్లా కిషన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పడిగెల ప్రవీణ్, నూకల బుచ్చిమల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకెట శ్రీనివాస్,కౌడ శైలేందర్, జైడి శ్రీనివాస్, డాక్టర్ మురళి,కొమ్ముల రవీందర్, రేవతి గంగాధర్, మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముండ్ల పొదలతో కప్పేసిన విద్యుత్ లైన్, ట్రాన్సుఫార్మర్

- ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)** ముండ్ల పొదలతో కట్టేసిన విద్యుత్ లైన్ ట్రాన్సుర్మర్. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో అంగడి బజారులో 2 ట్రాన్సుఫార్మర్ ఉన్నాయి. దాని పక్కనే ముళ్ళకంప ఎదిగి విద్యుత్ లైను, ఆన్ ఆఫ్ చేసే ఏబి స్విచ్ ను కప్పివేశాయి. ఈ ట్రాన్సుర్మర్లపై విద్యుత్ సప్లై అవుతున్న గృహాల ప్రజలు, ప్రజా జ్యోతితో మాట్లాడుతూ.. పచ్చి చెట్టు తగలడంతో విద్యుత్ లో తరచు అంతరాయం అవుతుందని వారన్నారు. విద్యుత్ అధికారులు ఎల్ టి ఫీజు వేయడానికి అవకాశం లేకుండా ముళ్ళ పొద ఏపుగా పెరిగి విద్యుత్ లైన్ పై ముద్దాడుతున్నాయి. లైన్ లో అంతరాయం ఏర్పడినప్పుడు ఏబి స్విచ్ ఆన్ ఆఫ్ ఎలా కంట్రోల్ చేస్తున్నారో వారికే తెలియాలని ప్రజలు అంటున్నారు. రోడ్డు పక్కనే సంతా లోనే ఉన్న, విద్యుత్ అధికారులకు కనబడడం లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పచ్చి చెట్టు వల్ల ఏబి స్విచ్ కు కరెంటు సప్లై అయ్యే అవకాశం ఉంది. దానిని ముట్టుకునే వారికి ప్రమాదం జరిగే స్థితిలో కనబడుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రమాదం జరగకముందే ఈ ట్రాన్సుర్మర్లపై వాలిన ముండ్ల పొదను తొలగించాల్సిన చర్యలను చేపట్టాలని విద్యుత్ అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో
# చేరిన బీఆర్ఎస్ నాయకులు

- జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు శనివారం జిల్లా పరిషత్ మాజీ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి, రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీ లో చేరడం శుభపరిణామమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి ఐక్యంగా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కోమటి శాల రాజు, చెన్న రవి, కోమటి శాల నరసింహులు, గరిసె రాజయ్య, గజ్జల మల్లయ్య, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల ఓబీసీఎల్ అధ్యక్షులు బండి ప్రవీణ్, నాయకులు నర్సారెడ్డి, దుంపల బాలరాజు, గజ్జల చిన్నరాజు, కామిల్ల నరేందర్, రేకులపల్లి కృష్ణారెడ్డి, తోట లింగం, భాస్కర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి దుర్గమ్మ



**భిక్కనూరు, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాలలో దుర్గా నవరాత్రులను ముగించుకొని 11 రోజుల పూజల అనంతరం అమ్మవారిని గంగమ్మ ఒడిని చేర్చే దిశ శుక్రవారం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో సూర్య యూత్ అసోసియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దుర్గమ్మ నిమజ్జన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, గ్రామంలోని ఆడపడుచులు పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఆటపాటలతో అమ్మవారిని సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని వర్గాల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాములు, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి, యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 4 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పరామర్శించారు. గత సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి వెంట రూరల్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సెలబ్రేషన్



**ఆర్మూర్, అక్టోబర్ 4(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలోని వైట్ హౌస్ లో రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్(ఆర్ఎస్ఎస్) ఏర్పడి 100, ఇయర్స్ కావడంతో గ్రామంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఘనంగా సెలబ్రేషన్ చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా విభాగ్ సంపర్క్ ప్రముఖ్ కొత్తూరు శ్రీధర్, సెలబ్రేషన్ లో పాల్గొని ఆర్ఎస్ఎస్ భారత దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామంలోని పెద్దలకు యువకులకు పిల్లలకు ఆర్ఎస్ఎస్ భావాజాలను వివరించారు. 1925లో భారతదేశం నిర్మాణంలో నిమగ్నమై సంఘంగా ఏర్పడి దేశంలోనే గొప్ప ఆర్ఎస్ఎస్ సంఘ్ గా ఏర్పడడం జరిగిందన్నారు. దేశంలో రాబోవు రోజుల్లో భావితరాలకు ఒక దిక్సూచిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ పెట్ గ్రామ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాలకల్ మండల కాంగ్రెస్ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం

– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్





**ంజహీరాబాద్, అక్టోబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** న్యాలకల్ మండలంలోని ముంగి చౌరస్తా ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రివర్యులు డాఎ.ఎ.చంద్రశేఖర్ అధ్యక్షతన న్యాలకల్ మండల ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశం లో మాజీమంత్రి డాచంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల సంధర్భంగా ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక విషయ పై న్యాలకల్ మండల కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశగా ఉన్నావారు, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసిన వారు మీ మండల అధ్యక్షులు తెలియజేసిన వెంటనే వారు మండలంలోని అన్ని గ్రామా లలో అభ్యర్థులను పరిశీలించి ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశిస్తున్నా వారి పేర్లను ఇంచార్జ్ డా|| చంద్ర శేఖర్ ద్వారా జిల్లా పార్టీ అధిష్టా నానికి పంపించడం జరుగుతుంది. కచ్చితంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామా లలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను ప్రతి గ్రామంలో తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని, నాయకులకు వారు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, పాక్స్ ఛైర్మెన్ సిద్దిలింగయ్య, ఏ.యం.సి.వైస్ ఛైర్మెన్ తురుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ చంద్రప్ప, మాజీ ఎంపీపీ రత్నం, కాంగ్రెస్ నాయకులు మాక్సూద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గ మాత శోభయాత్ర



**కౌడిపల్లి ప్రజాజ్యోతి అక్టోబర్ 4:** నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న దుర్గామాత శనివారం నిమజ్జనానికి తరలింది. మండల కేంద్రమైన కౌడిపల్లి తోపాటు వెల్మకన్న గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాతలను మంట పాల నిర్వాహకులు ఆటపాటలతో, మహిళల కోలాటంతో దుర్గామాత వేషధారణలో అందంగా తయారై ప్రజలను ఆకట్టుకున్నారు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా దుర్గ మాత సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ పాడి పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. దుర్గామాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. యువ నాయకులు పూల నవీన్ మంగళపర్తి శ్రీకాంత్ జెట్టి మహేష్ రాజశేఖర్ సందీప్ కుమార్ బర్ల వినయ్ రంగంపేట సురేష్ కృష్ణ సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

### తాగిన మైకంలో

## చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



**అల్లాదుర్గం అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మద్యం మత్తులో చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని కాగితంపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాల్లోకెళ్తే కాయుదం పల్లి గ్రామానికి చెందిన వంకిడి నాగరాజు(34) బతుకుదెరువు కోసం హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. దసరా పండుగ సందర్భంగా స్వంత గ్రామానికి భార్య పిల్లలతో వచ్చాడు. సంతోషంగా దసరా పండుగను జరుపుకున్న అతడు మద్యంతోపాటు , కల్లు సేవించి మద్యం మత్తులో ఇంటిలో గొడవపడి గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్యపాల్పడ్డాడు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నాడు. మండలంలోని పలు గ్రామాలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు, కల్తీ కళ్ళు విక్రయాలు లతో అనేక కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయి. కల్తీ కళ్ళు , బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దు..

– అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి)** యువకుత చెడు దారి పట్టకుండా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలలో ముందుండాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం లోని పలు గ్రామాలలో శనివారం అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నాల, బట్టి రామన్నపల్లి గ్రామ యువకులు రాజేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందంజలో ఉండి అమ్మవారి పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్తులో వచ్చే తరానికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఏ గ్రామంలో చూసిన యువకులు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష లేదు.. లక్ష్యం వైపు కూతురు అడుగులు

**మిరుదొడ్డి, అక్టోబర్ 04, ( ప్రజాజ్యోతి ) :** పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించింది గ్రామీణ పేద విద్యార్థిని. డాక్టర్ కావాలనే లక్ష్యంతో చదువుతూ మెడిసిన్ సీటును కైవసం చేసుకుంది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన సుంకరి కొండల్– బాలమణి దంపతులకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కూతుర్లపై చిన్న చూపు చూడకుండా మగవారికి దీటుగా తల్లిదండ్రులు చదివించారు. పేద కుటుంబానికి చెందినప్పటికీ కూతుర్లను చదివించడంలో వివక్ష చూపకుండా చదువుకోడానికి ప్రోత్సహించారు. పెద్ద కూతురు సౌమ్య ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 4158 ర్యాంక్ సాధించి వరంగల్లో ఎంబిబిఎస్ సీటును కైవసం చేసుకుంది. తండ్రి కొండల్ ఆర్టీసీలో డ్రైవర్ గా , తల్లి బాలమణి ఇంటి దగ్గరే బీడీ కార్మికురాలుగా పనిచేస్తున్నప్పటికీ, పేదరికం అడ్డు కాదని సౌమ్య పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటును సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదరికాన్ని సైతం జయించే శక్తి చదువుకు మాత్రమే ఉందని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలని విద్యార్థిని సౌమ్య అన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుకూలంగా ఉన్నత చదువులు చదువుకొని డాక్టర్ అవుతానని ధీమా వ్యక్తం చేశారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించిన సౌమ్యను గ్రామస్తులు అభినందించారు.



## ఖాజాపూర్ గ్రామంలో నీటి కష్టాలపై అగ్రహించిన గ్రామస్థులు

– గ్రామంలో నీటి కష్టాల చుట్టుముట్టాయని ఆందోళనకు దిగిన గ్రామస్థులు, మహిళలు
– మిషన్ భగీరథ, మంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో అగ్రహించిన గ్రామస్థులు
– వెంటనే పంచాయితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి – సిర్గాపూర్ ఎస్సై మహేష్ జోక్యం చేసుకొని గ్రామస్తులకు నచ్చ చెప్పారు
– వెంటనే సింగిల్ ఫెస్ మోటార్ను బిగింప చేసిన కార్యదర్శి







**సిర్గాపూర్ అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో నీటి కష్టాలు చుట్టుముట్టాయి. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోవడం, మంచినీటి పథకం బోర్లు పనిచేయక పోవడంతో శనివారం గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకర్ల సరఫరా కూడా సరిగా జరగడం లేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్ స్థానిక గ్రామ పంచాయతీకి వచ్చారు. నీటి సమస్యపై పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి పనితీరు వ్యవహారంపై గ్రామస్తులు మండి పడుతూ...రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్ ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలతో దురుసుగా వ్యవహరించి, పరిష్కారానికి నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. కోపోద్రిక్తులైన స్థానికులు అధికారులను చుట్టు ముట్టడంతో సమాచారం తెలుసుకున్న సిర్గాపూర్ ఎస్సై మహేష్ జోక్యం చేసుకొని గ్రామస్తులకు నచ్చ చెప్పారు. అదే విధంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు ఖాళీ బిందెలు తీసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని గ్రామ నీటి పథకం బోర్లు ఏ ఒక్కటి పని చేయ్యడం లేదని, మిషన్ భగీరథ నీటి సరఫరా అసలే లేదని మహిళలు ఆ విధంగా తెలిపారు. వెంటనే నీటి సరఫరాకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని కార్యదర్శి వెంకటేష్ తెలపడంతో ప్రజలు శాంతించారు. ఎస్సై మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అప్పుడే గ్రామంలో కొత్త సింగిల్ ఫేజ్ మోటార్ను బిగించి నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు.ఝ

### 100 సంవత్సరాల అద్భుత చిత్రం వేసిన

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

- భారత దేశానికి మరొకన్ను ఆర్ఎస్ఎస్
- దేశసేవకు అంకితమైన వారికీ ఈ చిత్రం అంకితం
- అన్ని రకాల నానాలతో రూపొందించిన అద్భుత చిత్రం





**రాయపోల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** భారత దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సంస్థ ఆర్.ఎస్.ఎస్ అని వారికీ ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేమని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, వినూతన ఆలోచనతో వివిధ రకాల నానాలను ఉపయోగించి 8అడుగుల పొడవుతో కాషాయం జెండా, 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న %=యా% చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశ సేవకే అంకితం అయినఆర్ఎస్ఎస్ వాళ్లకు అంకితం ఇచ్చారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భరతమాతకు రెండు కండ్లు ఉన్నట్టే ఒక కన్ను మన దేశాన్ని కాపాడడానికి సరిహద్దుల్లో సైనికుడు ఐతే రెండో కన్ను భారత దేశానికి కాపాడటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ముందుందన్నారు. 1925 లో డాక్టర్ హెగ్డే స్థాపించిన సంస్థ ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, భారతదేశం సస్యశ్యామలంగా, ధర్మం పరంగా ఉండాలని, భావి తరాలకు మన దేశం ఓ ఆదర్శనంగా నిలవాలని కలలుకని హెగ్డే స్థాపించిన సంస్తేఆర్ఎస్ఎస్ అన్నారు.

## శోభాయమానంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

– నేత్రపర్వంగా సాగిన అమ్మవారి ఊరేగింపు
– సాంస్కృతిక వేషధారణలతో గ్రామం ఉత్సాహభరితం





**కొండపాక సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తులతో కళకళలాడిన అమ్మవారి ఆరాధన, పూజలు, హెూమాలు ఘనంగా ముగిశాయి. దుద్దెడ గ్రామంలో శునివారం నాడు జరిగిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఊరంతా ఉత్సవ వాతావరణాన్ని తలపించింది. నవ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రకు గ్రామ మహిళలు, యువతులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి నిమజ్జనాన్ని పండగలా జరుపుకున్నారు. అమ్మవారి శోభాయాత్రను గ్రామ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. మంగళహారతులు, జయజయధ్వానాలు, తాళపత్ర వాయిద్యాల మధ్య అమ్మవారి ప్రతిమను ఊరేగిస్తూ భక్తులు "జై దుర్గామాత" నినాదాలతో గగనమంతా మార్మోగించారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల వస్త్రధారణలో కోలాటాలు ఆడి, యువతులు భరతనాట్యాలతో అలరించారు. యువకులు తీన్మార్ డాన్సలతో జోష్ నింపారు. బతుకమ్మ పూలతో అలంకరించిన అమ్మవారి ప్రతిమతో ఊరంతా కళకళలాడింది. చిన్న పిల్లలు పూలదండలు, కొవ్వొత్తులు పట్టుకుని అమ్మవారికి స్వాగతంపలికారు. శోభాయాత్ర చివర్లో గ్రామ శివారులోని చెల్లని చెరువులో భక్తుల జైకారాలతో దుర్గామాత అమ్మవారిని నిమజ్జనం చేశారు. అమ్మవారి ప్రతిమ జలంలో కలిసిన వేళ భక్తులు భావోద్వేగానికి లోనయ్యారు. దసరా ఉత్సవాల్లో అమ్మవారి కృపతో గ్రామమంతా శాంతి, సౌఖ్యం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పెద్దలు, యువత, పిల్లలు అందరూ పాల్గొని పండగ వాతావరణం సృష్టించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నవ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు బింగి రాజు, వినోద్, సందీప్, శైలేష్, అజయ్, సాయి కిరణ్, సంతోష్ గౌడ్, వరుణ్, సాయికృష్ణ, మనీష్, చింటూ యాదవ్, రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన నర్రా అఖిల్ రెడ్డికి సన్మానం



**సిద్దిపేట, అక్టోబర్ 04, (ప్రజాజ్యోతి):** సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వజ్రమ్మ, రిటైర్డ్ ఉపాధ్యాయులు నర్రా భగవాన్ రెడ్డి కుమారుడు నర్రా అఖిల్ రెడ్డి గ్రూప్–1 పరీక్షలో డీఎస్పీగా ఎంపిక కాగా జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు మామిడి పూర్ణచందర్రావు, గౌరవ అధ్యక్షులు మమిండ్ల లక్ష్మారెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్లు రఘువర్ధన్ రెడ్డి, పట్నం భూపాల్, జి. బాలరాజు, జి. వేణుమాధవ్ పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వజ్రమ్మ కుమారుడు అత్యున్నత స్థాయి ఉద్యోగం సాధించడం, ప్రతి ఉపాధ్యాయునికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు రాదారి నాగరాజు, చంద్రమౌళి, భీమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగరాజు, రాంగోపాల్ రెడ్డి, హర్ష రాములు పాల్గొన్నారు.

### ఝురాసంగంలో

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 – 99 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరు ఒకరినొకరు పలుకరించు కుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువు లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయు లకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అంద జేశారు. పాఠశాలకు ఫర్నిచర్ను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సమ్మేళనంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా

హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 04:** స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని కావున మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలిక ముగా వాయిదా వేయడం జరిగిందని, కేవలం హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలన్నారు.

### విజ్ఞాన్ టాలెంట్ హై స్కూల్కు

## ఎడ్యుకేషన్ బోర్డ్ గేమ్స్ పంపిణీ

టీచింగ్ కోచ్ రాజేశ్వరి




**కల్హే ర్. 4. అక్టోబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం విజ్ఞాన్ టాలెంట్ హై స్కూల్లో టీచింగ్ కోఆర్డినేటర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో శనివారం విద్యా సంబంధిత బోర్డు గేమ్స్ సామాగ్రి పంపిణీ చేశారు. దానాలలో అన్నదానం గొప్పది అలాగే విద్యాదానము చోరులు దోచనిదానం. అవునా ప్రతి విద్యార్థి ఒక్క అనౌత్యాన్ని ఉత్సాహాన్ని బట్టి వారికి యొక్క జ్ఞాన అభివృద్ధి కొరకు తోడ్పడడానికి ఇటువంటి పరికరాల సాధనాలు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ష్ ఫౌండేషన్ పుస్తకార్ తరపున విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ రిలేటెడ్ బోర్డు గేమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా... స్కూల్ కరెస్పాండెంట్ జి. సురేష్ గౌడ్, టీచింగ్ కోఆర్డినేటర్ రాజేశ్వరి మేడం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### లక్ష్మణ్ నాయక్ తండా

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

**సిర్గాపూర్ అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని లక్ష్మణ్ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో నాగారం శ్రీనివాస్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ కొనసాగుతున్న ఎఫ్ఎల్ఎన్ బోధన సామర్థ్యాలు, విద్యార్థుల అభ్యాసన ఆయన సమీక్షించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మెరుగు కోసం టీచర్లు కృషి చేయ్యాలని ఎంఈఓ నాగారం శ్రీనివాస్ సూచించారు. అనంతరం టీచర్లు, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం అమలు తీరుపై పరిశీలించారు.



## 24 గంటలు అందుబాటులో ఎంబీబీఎస్ డాక్టర్

బషీరాబాద్‌లో వైఎంకే హాస్పిటల్ ప్రారంభం



**బషీరాబాద్ అక్టోబర్ 04 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలకేంద్రంలోని వివేకానంద కూడలి వద్ద వైఎంకే మెడికల్ పక్కన నూతనంగా వైఎంకే హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎంకే హాస్పిటల్ ప్రోపరేటర్ మహేష్ కుమార్, డాక్టర్ నయిమ్ షేక్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలను దృష్టిలో అత్యధునిక సేవలతో వైద్య సేవలు అందించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అంగారంగా వైభగంగా దసరా ఉత్సవాలు

- సందడి చేసిన యువతీ యువకులు మహిళలు చిన్నారులు





**మోమిన్ పేట్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** మోమిన్ పెట్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో అత్యంత వైభోగం గాదసరా ఉత్సవాలు గురువారం రాత్రి అంగారంగా వైభోగంగా నిర్వహించారు నవరాత్రి ముగింపు వేడుకలను పార్టీలకు అతీతంగా శాంతియుత సమావేశం ఏర్పాటు చేసి కమిటీ ఏర్పరచుకొని ఆ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు దసరా ఉత్సవాల వేడుకల ప్రతి గడప మహిళా యువకులు సాయంత్రం వేళ ఘనంగా జరుపుకున్నారు ప్రజాప్రతినిధులతో కలిసి వేడుకలు చేస్తున్నారు మహిళలు యువకులు ధరించిన వస్త్రధారణ విషయంగా ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాత నిమ్మజనం వేడుకలు

- దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లిలోని తారానగర్, కొండాపూర్ వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గామాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్‌లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## పేదల ఆకలి తీరుస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్

- 152 వారాల పాటు నిరంతర అన్నదానం





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్ప సేవ. చందానగర్ లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదన కార్యక్రమం నిరంతరంగా చేస్తూ వస్తోంది. శనివారం, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 152వ వారాన్ని పూర్తి చేసుకుంది. ఈ ఒక్క రోజు సుమారు 2000 మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం చేశారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడం పట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.రోజంతా కష్టపడితేగానీ పూట గడవదు.కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం దొరుకుతోంది.ఇది మాకు గొప్ప ఊరట' అని ఒక కూలీ భావోద్వేగంతో చెప్పారు.ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లో హోప్ ఫౌండేషన్ ఒక ఆశ'నింపింది.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి నిర్వహించిన 8వ వార్డు అధ్యక్షుడు తొండిపల్లి గిరి



**మహేశ్వరం, అక్టోబర్ 03, (ప్రజాజ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖల్ గ్రామంలో 156 వ మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండిపల్లి గిరి 8వ వార్డు అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగాళ్ల యాదయ్య, బాకీ సల్మాన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కామొల్ల మహేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కప్పల సుందరయ్య, అక్కం బాలరామ్, బాకీ బాలరాజ్, కప్పల కరుణాకర్, బాకీ రాజ్ కుమార్, భారీగాళ్ల నర్సింహ, షార్పుగాళ్ల కుమార్, బాకీ. ప్రభాకర్, బాకీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బెల్ట్ షాపుల నిర్వహణ





- ఆందోళన వ్యక్తం చేసిన పాత తాండూరు మహిళలు
- బెల్ట్ షాపులను కట్టడి చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం
- ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన మహిళలు
- బెల్ట్ షాపుల నిర్వహణను కట్టడి చేస్తాం
- ఎక్సైజ్ ఎస్సై రవికుమార్

**తాండూరు అక్టోబర్ 04 ప్రజాజ్యోతి :** ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పాత తాండూరులో సమయం సందర్భం లేకుండానే ఇష్టానుసారంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తాండూరు పట్టణం పాత తాండూరుకు చెందిన మహిళలు శనివారం రోజు తాండూరు ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పాత తాండూరులో కొనసాగుతున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత తాండూరు తెలుగు గడ్డకు చెందిన మహిళాలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రెండు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారనే విషయాన్నీ ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా సమయం సందర్భం లేకుండానే మద్యం విక్రయాలు చేపడుతున్నారని గుర్తు చేశారు.దీంతో అనేక మంది పెద్ద చిన్న తేడా లేకుండా మద్యానికి బానిసలు అవుతన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మద్యం విక్రయాలు అధికంగా ఉండటంతో పలు కుటుంబాలు కూడ రోడ్డున పడుతున్నాయని గుర్తు చేశారు.మద్యం మత్తులో ఎవరు ఏం చేసుకుంటున్నారో కూడా తెలియని ఆందోళన కరణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపుల నిర్వహణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు ఎర్రం శ్రీధర్,గుండప్ప, పాత తాండూరు ప్రజలు, మహిళలు ఉన్నారు. పాత తాండూర్ లో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై రవి కుమార్ హామీ ఇచ్చారు.

## ఆర్ఆర్ఆర్ ఆల్టైన్మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

- ఆర్ఆర్ఆర్‌లో బలవంతపు భూ సేకరణ రద్దు చెయ్యాలి
- 2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలి - సిపిఎం డిమాండ్



**మోమిన్ పేట్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండల పరిధిలోని దేవరం పల్లి, టేకులపల్లి గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా కమిటీ సభ్యులు సతీష్ లు ఆర్ఆర్ఆర్ భూ బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మై పాల్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్‌లో భూబాధితులతో మాట్లాడి వారి అభిప్రాయాలు లేకుండా బలవంతపు పంట పాలలో భూ సేకరణ చెయ్యడం వెంటనే ఆపాలి ఈ పాలకుల ప్రభుత్వ నియంత పోకడలు ఆపాలి. ఈ నియంత పోకడలు ఎండగడుతూ, ఈ నెల ఆరు'న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ ముందు నిర్వాసితుల ధర్నా నిర్వహిస్తున్నము భూ బాధితులు అందరూ పాల్గొనాలి అని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్మెంట్ మార్పు, ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలతో పాటు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలనీ, 2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ ప్రభుత్వనికి డిమాండ్ చేసింది. ఈ నెల 6న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాదులో హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వాసితులతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు, నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో 200 మీటర్ల వెడల్పుతో ఆ రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు.. దీనికోసం భూములు తీసుకుంటామనీ, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి అలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని చెప్పారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా లేకుండా ఎకరం, రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. 2013 చట్టం ప్రకారం గ్రామ సభల ద్వారా రైతుల ఆమోదం తీసుకోవాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తగిన విధంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ భూములను నమ్ముకునే బ్రతుకుతున్నామనీ, మరో అవకాశం లేదనీ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్ రోడ్డు అలైన్మెంటును ఎందుకు మార్చుతున్నారో స్పష్టతనివ్వాలనీ, కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేవైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈనెల 6న జరగనున్న హైదరాబాదులో జరగనున్న ఆర్ ఆర్ ఆర్ నిర్వాసితుల ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ ఆర్ భూ బాధితులు పాల్గొన్నారు. కృష్ణ రెడ్డి శశికళ నాగిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,నర్సింలు ప్రభు సిద్ధ రెడ్డి, బాబు బాలరాజు అనిల్ రెడ్డి రామచంద్రారెడ్డి సిహెచ్ రవి మానెయ్యా, నర్సింలు, దేవయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందాం..

- రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి - ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయరాదని శనివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు. పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని, పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు. తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను హాని జరుగుతుందని అన్నారు. పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను ప్రాణాలకు హాని జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని అన్నారు. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అడవి పందుల బేడుద ఉన్న రైతులు మీ గ్రామం యొక్క స్పెషల్ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శి ద్వారా క్రింద ఉన్న ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు (డి ఎఫ్ వో) దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి. అయూబ్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్, అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, రహీం పటేల్, పెంటన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అరుదైన గౌరవం

- శేఖర్ సగర కు డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ
- డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు శుభాకాంక్షలు తెలిపిన సగర సంఘం నాయకులు






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :**

విద్యార్థి దశ నుంచి ఎబివిపి, ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూజె) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హోటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు, బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## హైవే సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్య చేసుకుంటాం



**యాలాల్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** హైవే రోడ్డు పనులు నిర్వహించిన సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంట్రాక్టర్లు యాలల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా లో ఉన్న హైవే రోడ్డు కార్యాలయం ముందు హైవే రోడ్డు పనులు నిర్వహించిన సబ్ కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించకపోవడంతో శనివారం ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా సబ్ కాంట్రాక్టర్ కొంత మంది మాట్లాడుతూ సొంత పైసలు ఖర్చు పెట్టి పనులు నిర్వహించినప్పటికీ బిల్లులు ఇవ్వకపోవడంతో తమ బతుకులు ఘోరంగా తయారయ్యా అని ఆవేదన చేశారు మరోవైపు ఆఫీసులో పనిచేస్తున్న పీఎం సైతం బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆవేదనతో తెలిపారు బిల్లులు వెంటనే చెల్లించకపోతే పురుగుల మందులు తాగి కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని బాధతో సమస్యను వివరించారు సంబంధిత సిబ్బంది మాత్రం వచ్చే మంగళవారం రోజు యాజమాన్యం వస్తుంది కాబట్టి వారితో మాట్లాడి బిల్లులు చెల్లించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు అనేకమంది బిహారి కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో బాధపడుతూ వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది వచ్చే మంగళవారం వరకు ఆఫీసు ముందు టెన్టు వేసుకొని నిరసన తెలుపుతామని తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి



**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు జేపీసీ రవి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో వారి సమక్షంలో జేపీసీ రవి కేక్ కట్ చేసి జన్మదినంను ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పరిగి మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది కెవిపిఎస్




**యాలాల్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** శనివారం మండల పరిధిలోని యాలాల గ్రామంలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కప్ప పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాటం చేయడంలో కెవిపిఎస్ ముందంజ ఉందని అన్నారు కెవిపిఎస్ ప్రారంభమై 28సంవత్సరాలు గడుస్తున్నా అప్పటినుండి ఎన్నో సమస్యలపై పోరాటం చేసిన ఘనత కీర్తి దక్కిందని తెలిపారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి యు బుగ్గప్ప మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గతంలో సైకిల్ యాత్రలు చేయడం జరిగిందని గుర్తు చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా అనేక సమస్యలపై పోరాటం చేసి అనేక విజయాలు సాధించిందని అన్నారు రాబోయే రోజుల్లో కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాటం చేసి వారికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో హాజీపూర్ రవికుమార్ కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రావిర్యాల గ్రామంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

- గోనెమోని కుమార్
- రావిర్యాల చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహం స్థాపించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి



**మహేశ్వరం, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి) :** రావిర్యాల గ్రామంలో విజయదశమి మహాత్మా గాంధీ పుట్టిన రోజు ఘనంగా గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గోనెమొను కుమార్ మాట్లాడుతూ ఈరోజు రెండు పండుగలు, విజయదశమి, మహాత్మా గాంధీ పుట్టినరోజు మహాత్మా గాంధీ విగ్రహం రావిరాల చౌరస్తాలో స్థాపించి ఈ రోజుకు 25 సంవత్సరాలు పూర్తయిందని గోనెమోని భాషయ్య ముదిరాజ్ 2,000 సంవత్సరంలో రావిర్యాల చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహం స్థాపించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని గోనెమోని కుమార్ అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 మహాత్మా గాంధీ పుట్టిన రోజు రావిర్యాల గ్రామ ప్రజలతో జరుపుతున్నారు. నేటికీ 25 సంవత్సరాలు పూర్తయినందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**ఏకగ్రీవంగా ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం**

మెట్ పల్లి, అక్టోబర్ 4, ప్రజా జ్యోతి:

గత రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లకు ఐ జేయు ఎన్నికలు జరుగగా ఆ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డా జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాజిద్ పాషా, బాసెట్టి హరీష్ లను శనివారం రోజు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజేఐజేయు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో



జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. వారితోపాటు మెట్టుపల్లి ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు , మహమ్మద్ అఫ్రోజ్, కార్యవర్గ సభ్యులు బొల్లం రాజు, ఓంకారీ శ్రీనివాసు లను కూడా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ , గౌరవ సలహాదారులు దాసం కిషన్,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, తేలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన అధికారులు

మెట్ పల్లి, అక్టోబర్ 4, ప్రజా జ్యోతి:

పట్టణంలో శనివారం సద్దుల బతుకమ్మ ఉన్నందున వట్టి వాగు వద్ద ఉన్న బతుకమ్మ ఘాటును చెరువు వద్ద, కెనాల్ దగ్గర రేగుంటలో, వెంకట్రావుపేటలో బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ టి మోహన్, పట్టణం సిఐ అనిల్ సంయుక్తంగా కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ శనివారం



బతుకమ్మ పండుగ పురస్కరించుకొని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని బతుకమ్మ ఘాట్ల చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని లైటింగ్ పెట్టుచున్నామని సద్దుల బతుకమ్మ తీసుకొచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు బతుకమ్మ ఘాట్ల చుట్టూ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపినారు. బతుకమ్మ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు అధికారులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కిరణ్ కుమార్, డి ఈ నాగేశ్వరరావు టిపిఓ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ముజీబ్ పాల్గొన్నారు.

## తాటిపెల్లి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తీ

జగిత్యాల రూరల్ తాటిపెల్లి గ్రామంలో బతుకమ్మ వేడుకలు శనివారం రోజున గ్రామం లోని వాడ వాడల ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని తదితర ప్రాంతాలలోని మహిళలు బతుకమ్మలతో ఆటపాటలు డిజె సౌండ్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ అంటే మన గౌరమ్మ, మన ఇంటి ఆడబిడ్డ, మన ఇలవేల్పు, తీరొక్క పూలతో మనసంతా పూల పరిమళమై పరుచుకున్న ఆడపడుచుల ఆత్మీయత ఈ బతుకమ్మ. బతుకునిచ్చే అమ్మ, మనందరిని బతికించే అమ్మ మన బతుకమ్మ. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల ముగింపు రోజు సద్దుల బతుకమ్మ. ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని, దేవీదేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని ఆడబిడ్డలు అన్నారు. చిన్న పెద్ద వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని నాటి తరం మహిళలు చెప్పుకొచ్చారు పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. బతుకమ్మల నిమజ్జన సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఆనందోత్సహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని జగన్మాత గౌరీదేవీని జిల్లా ప్రజలు మహిళా మణులు ఈ సందర్భంగా ప్రార్థించారు. అనంతరం నిజామాబాద్ రోడ్ లోని మెయిన్ కెనాల్ లో బతుకమ్మ నిమజ్జనం చేసి మహిళలు శుభాకాంక్షలు తెలుపుకొని పిండి ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు.



# కోరుట్లలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా... పదుల సంఖ్యలో లారీల్లో ఇసుక రవాణా
- రెవెన్యూ సిబ్బందిపై ఇసుక మాఫియా దాడి యత్నం
- నిద్ర మత్తులో కోరుట్ల మండల రెవెన్యూ అధికారులు
- మామూళ్ల మత్తులో కోరుట్ల రెవెన్యూ కార్యాలయం.!!
- ఇప్పటివరకు స్పందించని కోరుట్ల తహసిల్దార్.?
- అధికారులు చోద్యం చూడడానికి కారణాలేంటి.!




కోరుట్ల,అక్టోబర్ 04 ప్రజాజ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటున్నా అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. కోరుట్ల పట్టణ, మండల గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇసుక వ్యాపారులు పదుల సంఖ్యలో లారీల్లో అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు.ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర కూడా ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మంగళవారం రాత్రి కోరుట్ల మండలంలోని నాగులపేట నుండి లారీల ద్వారా నిజామాబాద్ కు ఇసుకను తరలిస్తుండగా, సమాచారం అందుకున్న కోరుట్ల రెవెన్యూ సిబ్బంది కోరుట్ల శివారులో ఇసుక లారీని ఆపారు. సమాచారం అందుకున్న ఇసుక వ్యాపారులు అక్కడికి చేరుకుని రెవెన్యూ సిబ్బందిపై నానా హంగామా చేశారు. మా దగ్గర నెలవారీ మామూళ్లు తీసుకుంటూ మా వాహనాలనే ఆపుతారా అంటూ రెచ్చిపోయారు. అంతటితో ఆగకుండా రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసి వారి సెల్ ఫోన్లను లాక్కున్నారు. అక్కడినుండి తప్పించుకున్న రెవెన్యూ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇసుకను తరలిస్తున్న లారీని పోలీసులు కోరుట్ల బస్ డిపోకు



తరలించారు. ఈ సంఘటన జరిగి 03 రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు పోలీసులకు పిర్యాదు చేయకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**– అధికారులు చోద్యం చూడడానికి కారణాలేంటి.!**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను రెవెన్యూ ఆర్ఐ ఆపగా నెలవారి మామూలు తీసుకుంటూ మా లారీలనే ఆపుతారా అంటూ బహిరంగంగా అనడంతో చర్చనీయంగా మారింది. బయట వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మామూలు వసూలు చేసే అధికారులే మా లారీలను ఆపుతారా అంటూ ఇసుక మాఫియా దారులు బహిరంగంగానే మాట్లాడారు. ఈ విషయమై ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కాకపోవడం కోస మెరుపుగా కనిపిస్తుంది. అధికారులకు అన్ని తెలిసే జరుగుతుండంతోనే చోద్యం చూస్తున్నారని పలువురు విద్యావంతులు ఎద్దేవ చేస్తున్నారు.

**– కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను బేకతర్ చేసే విధంగా కోరుట్ల మండలంలో పదుల సంఖ్యలో లారీలలో ఇసుక తరలించడంతో కలెక్టర్ ఆదేశాలు బేకతార్ చేసినట్లుగానే కనిపిస్తుంది. ఓ పక్క ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక దొరకడం లేదని లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ కోరుట్ల మండలం నుండి ఇసుక లారీలు నిజామాబాద్ వైపు తరలించడం అధికారుల అసమర్థతకు నిదర్శనంగా కనిపిస్తుంది. అధికారుల పని తీరుపై అలాగే ఇసుక మాఫియా పై ఎలాంటి చర్యలు తీసుకుంటూరో వేచి చూడాల్సిందే.

## అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

- హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర
- ఆలయాన్ని మూసివేస్తే వేలాదిమంది హిందువులతో ఆందోళనలు
- పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి హిందువులకు విముక్తిని కల్పించండి
- ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా
- మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు..?
- బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని



మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బంద చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన కోరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మరియు సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిన బారస నాయకులు

**మండల అధ్యక్షుడు సమక్షంలో..**

**కొండపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ అక్టోబర్ 4( ప్రజా జ్యోతి )

రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి సమక్షంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐతమ్ శ్రీనివాస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారిని



ఘనంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ క్యారం రాజు,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ దేవి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వంగమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు పెంద్యాల నారాయణ, కమ్మరి శ్రీనివాస్, క్యారం రామచంద్రం, మైదంపల్లి హనుమంతరావు, పల్లపు రమేష్, ఎండి అక్రమ్, పిర్ మమ్మద్, గంత సాయికుమార్, చిగురు రాములు, సిత్తరి రవి, బంటు నవీన్, మాదాసు రౌగిత్, తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నేత మృతిపై 'చెల్మెడ' సంతాపం

వేములవాడ, అక్టోబర్ 4:

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వార్డుకు చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త వేములవాడ (కమ్మరి) శ్రీనివాస్(47) గుండెపోటుతో మృతిచెందగా, వారి భౌతిక కాయానికి శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మృతిపై సంతాపం వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం నింపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే ప్రాణమని శ్రీనివాస్ చెప్పేవాడని, గుండెపోటుతో అకాల మరణం చెందడం



చాలా బాధాకరం అన్నారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్ తదితరులు ఉన్నారు.

## ఎ.ఎల్.పి గని మేనేజర్‌గా పెంచలయ్య బాధ్యతల స్వీకరణ

రామగిరి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ (ఎ.ఎల్.పి) లో కొత్త కాలరీ మేనేజర్‌గా హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఇద్దరు అధికారులను పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు



చేపట్టిన అధికారుల అనుభవం, నిబద్ధత ప్రాజెక్ట్ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని జీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని నూతన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీ ఇన్స్పిరేషనల్ జాతీయ పురస్కారం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )

గాంధీ జయంతి సందర్భంగా గాంధీ ఫెలోషిప్ సంస్థ వారు గాంధీ ఇన్స్పిరేషనల్ జాతీయ పురస్కారాన్ని డాక్టర్ కందేపి రాణీప్రసాద్ కు ప్రకటించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసురాలు గాంధీ గారితో కలిసి నడచిన క్రీ.శే అంగలకుదిటి సుందరాచార్యులు గారి కుమార్తెగా కస్తూరిబా గాంధీ పిల్లల నవల రచయిత్రిగా గాంధీ చిత్రాలను రూపొందించిన చిత్రలేఖకురాలిగా డాక్టర్ కందేపిరాణీప్రసాద్ ఈ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. స్వాతంత్ర అమృత్యోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని రాణీ ప్రసాద్ స్వాతంత్రానికి సంబంధించి 75 చిత్రాలను తయారు చేశారు అందులో స్వాతంత్రోద్యమ కవితలు స్వాతంత్ర అమరవీరుల చిత్రాలు జాతీయ పతాకాలు భారతదేశ చిత్రపటాలను తయారుచేసి రెండు ఎగ్జిబిషన్ సైతం నిర్వహించారు. ఈ పురస్కారం విషయమై రాణీ ప్రసాద్ ను సంప్రదించగా తాను దక్షిణాఫ్రికాలో



గాంధీజీ నివసించిన జైలులో వారు అనుభవించిన కష్టాలను చూసి తెలుసుకున్న విషయాలను గాంధీ గారిని రైలులో నుండి తెల్లదొరలు తోపివేసిన డర్బన్ రైల్వే ప్లాట్ఫారంను చూసిన విషయాలను జ్ఞాపకం తెచ్చుకున్నారు. గాంధీజీ గురించి స్వాతంత్ర వీరుల గురించి చాలా రచనలు చిత్రాలు అందించిన డాక్టర్ కందేపి రాణీప్రసాద్ ఈనెల 5వ తేదీన హైదరాబాదులో పురస్కారాన్ని అందుకోనున్నారు

## శివకేశవుల ఆలయ చైర్మన్ కు మరియు వైస్ చైర్మన్ కు సన్మానం

ముస్తాబాద్ అక్టోబర్ 4( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ శివకేశవుల ఆలయ చైర్మెన్ గా మిరిదొడ్డి శారయ్య వైస్ చైర్మన్ గా బీజేపీ బూత్ అధ్యక్షులు మీసా శ్రీనివాస్ ఎన్నికయిన సందర్భంగా బీజేపీ ముస్తాబాద్ మండల నాయకులు సన్మానం చేశారు



# రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు.ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏ.ఈ.ఓ. సర్టిపై చేయాలని అన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలని, హార్వెస్టర్ల పనితీరు సరిగా ఉండేలా ఏ.ఈ.ఓ. లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని బ్యాగులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందని



అన్నారు. రైతులకు గన్ని బ్యాగులను ముందే ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ వద్ద గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు, తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు.నాణ్యమైన పత్తి పంట 8



శాతం తేమ క్వింటాల్ 8110 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు.తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పత్తి రైతులు మార్కెట్ కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే విధంగా కపాస్ కిసాన్ యాప్ లో సౌకర్యం కల్పించామని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు.అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏఓలు,ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలను అధిగమించిం లక్ష్యాన్ని సాధించాను ప్రమోద్

### -గ్రూప్ వన్ అధికారిను అభినందించిన సృజన.

సత్తుపల్లి అక్టోబర్04(ప్రజా జ్యోతి)
సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఢిల్లీలో జరిగిన ప్రమాదంలో కాలికి గాయమై కోలుకోవడానికి నాలుగేళ్ళు పట్టింది.జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొంటూనే గ్రూప్ వన్ పరీక్షలు రాసి మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఎంపిక అయ్యాను.పోటీ పరీక్షలే కాదు,జీవితంలో ఎదురయ్యే పరీక్షలను



తట్టుకొని నిలబడ గలిగినపుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలం,అని ప్రమోద్ సాయి అన్నారు.లక్ష్య సాధన వెనుక తన తల్లి ఉపాధ్యాయిని సుదర్శనమ్మ,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఉందని అన్నారు.గ్రూప్ వన్ అధికారిగా నియామకం పొందిన ప్రమోద్ సాయిని శనివారం సత్తుపల్లిలో సృజన సాహితీ సమాఖ్య అభినందించింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సృజన నిర్వాహకులు మాట్లాడుతూ ప్రమోద్ సాధించిన విజయం నేటి తరానికి స్ఫూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమోద్ ను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.సృజన అధ్యక్ష,కార్యదర్శులు గట్టె వాసు జి.రామకృష్ణ లతో పాటు నిర్వాహకులు మధుసూదన రాజు,పసుపులేటి నాగేశ్వరరావు,సత్యనారాయణ, నరసింహారావు, అవినాష్ ,సంతోష్, ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో మాదిగలు పోటీ చేయాలి

### జనరల్ స్థానాల్లో కూడా పోటీకు సిద్ధంగా ఉండాలి

### నామినేషన్ డిపాజిట్ ఫీజును మాదిగల ఐక్యవేదిక

చింతకాని ప్రజా జ్యోతి
స్థానిక చింతకాని మండలంలో అంబేద్కర్ నాగరాజ్ అధ్యక్షతన మాదిగల ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది.ఈ ఐక్యవేదిక ముఖ్య ఉ



ద్దేశం చింతకాని మండలంలోఎస్సీ రిజర్వేషన్ ఉన్నచోట ఎంపిటిసిగా, సర్పంచిగా మాదిగలో పోటీ చేయాలని,జనరల్ ఉన్నచోట కూడా పోటీలో నిలబడాలని కోరారు.కనీసం ఉప సర్పంచ్ వచ్చేటట్లుగా చూసుకోవాలి. గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ప్రతి పార్టీలోనూ మాదిగలకు అధ్యక్షతమండల స్థాయి పదవులు ఇవ్వాలనిఇప్పుడు ఎక్కడైతేఎస్సీ మాదిగలపోటీ చేస్తున్నారో వారికి నామినేషన్ డిపాజిట్ ఫీజుమాదిగల ఐక్యవేదిక నుంచే కట్టడం జరుగుతుంది.మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం చింతకాని ఎస్ఐ నూతనంగా బాధ్యతలుస్వీకరించిన వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంనుంచి వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానికేతర్లు వద్దు స్థానికులే ముద్దు. గిరిజన సంఘాలు

గుండాల. ప్రజా జ్యోతి. 4.


స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పీటీసీ అభ్యర్థి స్థానిక గిరిజనులకే ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోడం వెంకటేశ్వర్లు గుంపిడి



వెంకటేశ్వర్లు ఆదివాస సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర లు అన్నారు శనివారం పగిడిద్దరాజు ప్రాంగణంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానికేతర్లకు కేటాయిస్తే ఆదివాసులు ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు స్థానికేతర గిరిజన ఇతరులకు పట్టంకట్టి ఏజెన్సీ లో ఉన్న సంపదను దోచుకునేందుకే ప్రయత్నిస్తున్నారని ఆదివాసి సమాజం దీన్ని తిప్పికొడతాయన్నారు 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు చేసిన మోసం ఆదివాసి సమాజం మర్చిపోలేదని ఆరోపించారు టిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరట గిరిజనుల భూములు గుంజుకుందని ఆరోపించారు స్పెషల్ డిఎస్సి తీయకుండా నిరుద్యోగులను గాలికొదిలేసిందన్నారు ఏ ప్రభుత్వం వచ్చినా ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఆదివాసి సమాజం స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానికతను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రమణబాబు గోవింద నరసింహారావు మోకాళ్ళ కన్నయ్య వద్ద పెండికెట్ల మహేందర్ ఓకే రామకృష్ణ నాగరాజు సందీప్ సుదర్శన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీ చాటుకున్న చంద్రయ్య

రహదారిపై పది రూపాయలు కనిపిస్తేనే అటు ఇటు చూసి ఎవరూ చూడటం లేదని వెంటనే జేబులో వేసుకునే ఈ రోజుల్లో కంపలో దొరికిన వేల రూపాయలు విలువచేసే సెల్ ఫోనును పోగొట్టుకున్న వ్యక్తికి అందించి నిజాయితీని చాటుకున్న సంఘటన శనివారం జరిగింది. మధిర పట్టణానికి చెందిన జీబిఎంఎస్ రాణి దెందుకూరు ప్రభుత్వ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఉపాధ్యాయులకు సెలవులు కావడంతో రాణి ఖమ్మం బంధువుల ఇంటికి వెళ్లి ఈనెల 1వ తేదీ రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో చింతకాని మండలం పందిళ్ళపల్లి సమీపంలో ఫోను పడిపోయింది. మధిర మండలం సిరిపురం వచ్చిన తర్వాత ఫోన్ కనిపించకపోవడంతో ఫోన్ పోయినట్లు గుర్తించారు. వెంటనే మరొక ఫోన్ నుంచి ఫోన్ చేస్తే రింగ్ అవుతుంది కానీ ఎవరు ఫోన్ లిఫ్ట్ చేయటం లేదు. దీనిని బట్టి ఫోన్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల మధ్యలో ఎక్కడో పడిపోయి ఉంటుందని గుర్తించారు. రాత్రి కావడంతో చేసేదేమీ లేక మధిరకు చేరుకున్నారు. మరుసటి రోజు అంటే ఈ నెల 2వ తేదీన ఉదయం జిబిఎంఎస్ రాణి తన ఫోనుకు మరో



ఫోన్ నుండి ఫోన్ చేసిన వెంటనే ఒక వ్యక్తి లిఫ్ట్ చేసి తనకు ఫోన్ దొరికిందని వివరాలు తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కోటి చంద్రయ్య రోజు లాగానే మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో పందిళ్ళపల్లి గ్రామంలోని బోనకల్ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా రోడ్డు పక్కన ఉన్న కంప చెట్లలో సెల్ ఫోన్ దొరికింది. దానిని పరిశీలించగా విలువైన ఫోన్ గా గుర్తించారు. వెంటనే కోటి చంద్రయ్య పందిళ్ళ పల్లి గ్రామంలోని తన గృహానికి చేరుకొని సెల్ ఫోన్ కు ఛార్జింగ్ పెట్టారు. కొద్దిసేపటికి ఫోన్ రింగ్ కావడంతో చంద్రయ్య ఫోన్ లిఫ్ట్ చేసి తనకు ఫోను దొరికిందని తన వివరాలను జిబిఎంఎస్ రాణికి చెప్పి ఫోను తీసుకొని వెళ్ళమని చెప్పారు. దీంతో జిబిఎంఎస్ రాణి తన భర్త అంబటి ఆశీర్వాదంతో కలిసి చింతకాని మండలం పందిళ్ళపల్లి వెళ్లి చంద్రయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపి సెల్ ఫోన్ తెచ్చుకున్నారు. దొరికిన సెల్ ఫోను ను నిజాయితీగా అందించిన చంద్రయ్యను గ్రామస్తులు అభినందించారు.

# బీటెక్ విద్యార్థినికి లాప్ టాప్ అందజేత

ఇల్లందు, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:
పట్టణంలోని ఓ బీటెక్ విద్యార్థినికి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ సహకారంతో తిరుమల సేవా ఫౌండేషన్ ఫౌండర్ చల్ల తిరుమలరావు శనివారం లాప్ టాప్ ను అందజేశారు.



ఖమ్మం సమీపంలోని పొన్నెకల్లు లో గల శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇంజనీరింగ్ కాలేజీలో సీఎస్ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న బత్తుల సాధ్వికకు లాప్ టాప్ ఎంతో అవసరమని దిండిగల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లగా తిరుమల సేవా ఫౌండేషన్ వారితో మాట్లాడి లాప్ టాప్ ఇవ్వడం జరిగింది. ఆసక్తితో చదివి ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు. పెద విద్యార్థులకు తమ వంతు సాయం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల సేవా ఫౌండేషన్ చైర్మన్ రాజు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, రామ్ లాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర స్థాయి పామాయిల్ రైతుల సమ్మేళనం – ముఖ్య అధితిగా తుమ్మల నాగేశ్వరరావు

- **తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు ప్రణాళిక**
- **ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మహర్దశ**
- **పామాయిల్ సాగుకు విస్తృత అవకాశాలు**
- **పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో మంత్రి తుమ్మల**

దమ్మపేట ,సెప్టెంబరు 4, (ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, లింగాలపల్లి గ్రామంలో పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై, పామాయిల్ సాగు ప్రాధాన్యత, రైతుల సమస్యలు, ప్రస్తుత ప్రభుత్వ ప్రణాళికలపై మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి పలు కీలక విషయాలు వెల్లడించారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పామాయిల్ సాగుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు అనువైన భూములు, వాతావరణం ఉందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ విస్తరణను గణనీయంగా పెంచాలని, రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. పామాయిల్ సాగు ప్రాధాన్యతను గుర్తించి, ప్రతి మండలంలో రైతు సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో రైతులకు శిక్షణ, మార్కెట్ అవకాశాలు, మద్దతు ధర వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. మంత్రి తుమ్మల ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడుతుందన్నారు. ఈ సమ్మేళనం ద్వారా పామాయిల్ సాగుకు మరింత బలమిచ్చే దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని, రైతుల ఆదాయాన్ని పెంచడమే ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన మొక్కతో మొదలైన మార్పు:– "ఈ సాగుకు పునాది అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు నాటిన మొక్కతోనే మొదలైంది ," అని మంత్రి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఆయిల్ ఫామ్ సాగు ముందుకెళ్లేందుకు ఆయన కృషి చేశారని, తానూ పలు ప్రభుత్వాల్లో ఉన్నప్పుడు ఆయిల్ ఫామ్ విస్తరణ కోసం ప్రయత్నించానని అన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణంపై



స్పష్టత:– పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు సాగు ఉన్న ప్రాంతాల్లో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదిహేను వేల ఎకరాల పైగా సాగు ఉన్నచోట ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. అలాగే, నర్మెట్టలో నిర్మించిన అత్యాధునిక పామాయిల్ ఫ్యాక్టరీను త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలియజేసారు .

అప్పారావుపేట ఫ్యాక్టరీ ఓయిఆర్ ఆధారంగా ధరల నిర్ణయం:– అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ఓయిఆర్ (చమురు వెలికితీత నిష్పత్తి) ఆధారంగా గెలలు ధర నిర్ణయించబడుతోందని మంత్రి తెలిపారు. ఇది రైతులకు న్యాయం జరిగేలా చూస్తుందని తెలిపారు. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం పామాయిల్ గెలల ధరకు 25 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అంతర పంటల ద్వారా రైతులకు అదనపు ఆదాయం:– పామాయిల్ సాగుతో పాటు అంతర పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందగలరని మంత్రి సూచించారు. ముఖ్యంగా కోకో, జాజి వక్క, అవకాడో పంటల సాగుకు తగిన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఇది ఆదాయాన్ని రెట్టింపు చేస్తుందని తెలిపారు.

కార్బన్ క్రెడిట్ పథకంలో పామాయిల్ రైతులకు మద్దతు:– కార్బన్ క్రెడిట్ పథకం ద్వారా పామాయిల్ సాగు రైతులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలనీ, ఈ విషయంలో ప్రభుత్వాలు కృషి చేయాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఇది రైతులకు ఒక కొత్త ఆదాయ మార్గం అవుతుందని పేర్కొన్నారు. లిదిగుమతులపై ఆందోళన – దేశీయ ఉత్పత్తికి ప్రాధాన్యం:–లిప్రస్తుతం భారత్ లక్షన్నర కోట్ల రూపాయల విలువైన వంట నూనెను దిగుమతి చేసుకుంటోందని మంత్రి తెలిపారు. దీన్ని తగ్గించాలంటే దేశీయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం తప్పనిసరిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా గణనీయమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి లక్షన్నర కోట్లు ఖర్చు చేసిందని,. ఆయిల్ ఫామ్, వరి, పంటలు అన్ని రంగాల్లో మద్దతు అందిస్తున్నామని మంత్రి తుమ్మల వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆదినారాయణ మాట్లాడుతూ,





"వ్యవసాయమే ఊపిరిగా భావించే తుమ్మల వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరించడమంటే రైతులకు నిజమైన వరం" అని కొనియాడారు. ఆయిల్ ఫామ్ సాగును వరి స్థాయిలో విస్తరించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో పామాయిల్ రైతులు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. రైతులు తమ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది-అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న.

### పాతపాల్వంచలో సాయిబాబా 107వ పుణ్యస్థితి పూజోత్సవాలు.

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 4(ప్రజా జ్యోతి):
పాత పాల్వంచలోని శ్రీ షిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం నిర్వహించిన సాయిబాబా 107వ పుణ్యస్థితి (సమాధి) పూజోత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.



భక్తులకు అన్నదానం చేస్తే అపారమైన పుణ్యం లభిస్తుందని, సాయిబాబాకు అన్నదానం ఎంతో ఇష్టమని ఆయన గుర్తు చేశారు. పూజారి దాసోజు సతీష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అఖండ దీపారాధన,ఉద్వాసన,ధుని పూజలు నిర్వహించగా,భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,గంధ మల్ల రాజయ్య,పాశం నాసరయ్య,గూడపాటి నాగేశ్వరరావు,ముదిగొండ శ్రీనివాసరావు,బొట్టు రమేష్, చింతలచెరువు జనార్ధనరెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు,లోగాని సత్యనారాయణ,దోప్పలపూడి వెంకటేశ్వరరావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు,పెద్దింటి రాంబాబు, మహేందర్,ఉట్కూరి శ్రీను,వంగ రమేష్,రౌతు మల్లేష్,బర్ల అన్వేష్,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మహిళల్లో అమృతవల్లి శైలజ,ముత్యాల కృష్ణవేణి,వరలక్ష్మి, కృష్ణకుమారి,పార్వతమ్మ,ఆకుల కృష్ణవేణి,సునీత,జ్యోతి, విజయలక్ష్మి,శివరంజని, సావిత్రమ్మ,గీత,సంధ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో రైతులు ఆందోళన

చంద్రుగొండ అక్టోబర్ 04 ప్రజా జ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో శనివారం మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు ఆగమై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సరైన టైంలో యూరియా దొరకక అనేక అవస్థలు పడి పంటలను కాపాడుకుంటూ వస్తున్న రైతులకు భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా మండల వ్యాప్తంగా పత్తి పంటను రైతులు విస్తారంగా సాగు చేశారు. ఇప్పుడిప్పుడే చేతికొస్తున్న పత్తి పంట భారీ వర్షానికి పూర్తిగా నేలరాలింది. అలాగే మొక్కజొన్న, వరి, వంగడాలు పూర్తిగా వంగిపోతున్నాయి. అధిక వర్షాలతో మిరప తోటలకు తెగుళ్లు వస్తాయేమోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులను ఆగమాగం చేస్తున్నాయి..



## తమ సొంత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కొరకు పని చేసే పార్టీ సిపిఐ పార్టీ

- స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి,అక్టోబర్ 04(ప్రజా జ్యోతి): తమ సొంత ప్రయోజనాలకు కాకుండా ప్రజల కొరకు పని చేసే పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి



మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలనీ, అదే విధంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సిపిఐ అభ్యర్థులు అయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసికోవచ్చునని సంపాదన కాకుండా ప్రజల కొరకు పని చేస్తారని ఆయన అన్నారు. ఇతర పార్టీల వారు అయితే ఎన్నికల్లో ఓడినా,పదవీ కాలం పూర్తి అయిన తర్వాత మళ్ళీ ప్రజలకు కనపడరని,అందుకే ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,పోటు కృష్ణబాబు,పోటు చింటూ,సిపిఐ గ్రామ కార్యదర్శి తిరగమళ్ళ కిరణ్,సిల్వ,అనిల్, పగడాల శ్రీను,శౌరి,తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సౌభ్రాతృత్వం పెంపొందించాలి

**- నూతన డీజీపీకి మెదక్ ఎంపీ రఘునందన్ రావు శుభాకాంక్షలు**

దుబ్బాక ప్రతినిధి , అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మెదక్ ఎంపీ



మాధవనేని రఘునంనందన్ ఆకాంక్షించారు. ఇటీవల రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డిని ఆయన శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి కులమతాల విద్వేషాలు చెలరేగకుండా, చట్టం పట్ల ప్రజలకు భద్రత కల్పిస్తూ, రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉత్తమ సేవలందించాలని కోరారు. రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వం కాపాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. అదేవిధంగా త్వరలో రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా, ఎక్కడా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చూస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు.

## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది. ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

# మరోమారు హైడ్రా దూకుడు



మొదటిపేజీ తరువాయి..

లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది.

రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.




# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తేలేదు



మొదటిపేజీ తరువాయి..

శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని.. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని.. పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని.. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

## స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేల విచారణ

**విచారణకు హాజరైన గూడెం, బండ్ల స్పీకర్ ఎదుట వాదనలు వినిపించిన ఎమ్మెల్యేలు**

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శనివారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు శనివారంనాటి విచారణకు హాజరయ్యారు. బీఆర్ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు.

## అమెరికాలో దుండగుడి కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా



ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్÷-లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కుపోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## గాజాలో శాంతి ప్రక్రియకు ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు. గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపన కు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు. గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్.. బందీల విడుదలకు అంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్న విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.

## నగరంలో మరోమారు వర్షం

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భష్ప్రాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ప్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ప్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువనుంచి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967